సామాన్యుడి ఆయుధం
T/AP/2024/0304/1072/41
# ప్రజల అస్త్రం
తెలుగు దినపత్రిక
ANDHRA PRADESH
prajalaastram999@gmail.com
పేజీలు : 6
ప్రచురణ: ఆంధ్రప్రదేశ్ సంపుటి: 1 సంచిక: 300 పేజీలు: 6 శుక్రవారం 14-3-2025 వెల: 5/రూ -

విలేకరులు కావలెను..

అస్త్రం తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్స్, నియోజకవర్గ ఇన్చార్జులు, మండల రిపోర్టర్లు కావలెను.. సీనియర్ రిపోర్టర్స్ కి ప్రాధాన్యత ఇవ్వబడును.. మరిన్ని వివరాలకు సంప్రదించండి.

ఎడిటర్, 89193 45606

# తెలంగాణ అభివృద్ధికి బీజేపీ అడ్డుపడుతోంది



- అంతా ఒకేసారి చేయాలంటే వ్యవస్థ దెబ్బతింటుంది: సీఎం రేవంత్‌రెడ్డి
- ఓ పక్క రాష్ట్రాన్ని సర్దుకుంటూ మరోపక్క ప్రతి హామీనీ అమలుచేస్తున్నా
- కిషన్‌రెడ్డి రాష్ట్రం కోసం మాట్లాడరు.. బండి సంజయ్ ఒక నిస్సహాయ మంత్రి
- హిందీని బలవంతంగా రుద్దడం సరికాదు
- అసెంబ్లీ చర్చల్లో కూడా కేసీఆర్ పాల్గొనాలి కదా?
- ఢిల్లీలో మీడియాతో చిట్‌చాట్‌లో ముఖ్యమంత్రి

న్యూఢిల్లీ: పదేళ్లు పాలించిన బీఆర్ఎస్ రాష్ట్రాన్ని తుప్పు పట్టించిందని, దానిని వదిలించే పనిలో తాామున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. బీఆర్ఎస్ హయాంలో పట్టిన తుప్పును ఒకేసారి వదిలించాలంటే వ్యవస్థ దెబ్బతింటుందని, అందుకే నెమ్మది నెమ్మదిగా వదిలిస్తూ అభివృద్ధి దిశగా ముందుకుసాగుతున్నామని పేర్కొన్నారు. రాష్ట్ర అభివృద్ధికి బీజేపీ అడ్డుపడుతోందని, నిధుల సాధనలో ఇద్దరు కేంద్ర మంత్రులూ ఏమాత్రం పట్టింపులేని ధోరణితో వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. గురువారం విదేశాంగ శాఖ మంత్రి జైశంకర్‌ను కలిసేందుకు ఢిల్లీ వచ్చిన రేవంత్ కొద్దిసేపు మీడియాతో చిట్‌చాట్ చేశారు. 'ఏ ముఖ్యమంత్రికైనా



# ప్రపంచ వాణిజ్య యుద్ధం అనివార్యం!

## ఈయూపై అదనపు సుంకాలు విధిస్తానని ట్రంప్ హెచ్చరిక

న్యూఢిల్లీ, మార్చి 13: యూరోపియన్ యూనియన్ (ఈయూ) వస్తువులపై మరిన్ని సుంకాలు విధిస్తామంటూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన హెచ్చరిక ప్రపంచ వాణిజ్య యుద్ధానికి దారితీసే ప్రమాదం కనిపిస్తోంది. ఉక్కు, అల్యూమినియం దిగుమతులపై ట్రంప్ విధించిన 25 శాతం సుంకం ఫలితంగా అమెరికా వస్తువులపై ప్రతీకార సుంకాలు విధిస్తామని కెనడా, యూరోపియన్ యూనియన్ ప్రకటించాయి. దీనిపై ట్రంప్ మరోసారి స్పందించారు.


- మిగతా 2వ పేజీలో



# ఏపీఎల్‌కు గ్రీన్ రేషన్ కార్డులు

- దారిద్ర్య రేఖకు ఎగువన ఉన్నవారికి జారీ
- తెల్ల రేషన్ కార్డు స్థానంలో 3 రంగుల స్మార్ట్‌కార్డు
- వచ్చే నెల నుంచి చిప్‌తో కూడిన కార్డుల పంపిణీ
- సన్న బియ్యం పంపిణీ మే నెల నుంచే..
- పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి

- మిగతా 2వ పేజీలో



# వచ్చే నాలుగేళ్లు విద్యుత్ చార్జీలు పెంచం

## గత ఐదేళ్లూ కమీషన్ల కోసమే విద్యుత్ కొనుగోళ్లు

## ఆ భారం ప్రజలపై వేసి భారీగా బాదుడు

- వివిధ చార్జీల పేరిట 32 వేల కోట్ల వడ్డింపు
- ప్రాజెక్టుల జాప్యం, అనాలోచిత నిర్ణయాలు..
- తొమ్మిది నెలల్లోనే పరిస్థితిని గాడిన పెట్టాం
- యూనిట్ ధర 5.16 నుంచి 4.80కు తెస్తాం
- ఇంధన రంగంలోకి రానున్న 10 లక్షల కోట్లు
- అసెంబ్లీలో సీఎం చంద్రబాబు స్పష్టీకరణ

అమరావతి: రాష్ట్రంలో విద్యుత్ రంగానికి గత ఐదేళ్లలో చీకట్లు ముసిరాయని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. తాము తొమ్మిది నెలల్లోనే పరిస్థితిని గాడిన పెట్టామని, ప్రతి ఇంటి నుంచీ విద్యుత్ ఉత్పత్తి చేసి ప్రజలకు ఆదాయ వనరుగా మార్చనున్నామని తెలిపారు.


# రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

- రైతులు ఆనందంగా ఉండేలా పథకాల అమలు
- సీతారామ ప్రాజెక్టుతో 3లక్షల ఎకరాలకు సాగునీరు
- మంత్రి తుమ్మల నాగేశ్వర రావు వెల్లడి



ఖమ్మం: రైతుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి తుమ్మల నాగేశ్వర రావు స్పష్టం చేశారు. 'ప్రతి రైతు ఆనందంగా ఉండాలి, రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తినా అధికారులు వెంటనే స్పందించాలి' అని సూచించారు. అలాగే, 'రైతు భరోసా పథకం కింద ఈ నెలాఖరు వరకు రూ.10 వేల కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేయనున్నాం' అని వెల్లడించారు. సీతారామ ప్రాజెక్టు పూర్తయితే 3 లక్షల ఎకరాలకు సాగునీరు అందించబోతున్నాం అని మంత్రి వివరించారు.

- మిగతా 2వ పేజీలో




9లో

# నేడు జనసేన విజయకేతన సభ

## భారీగా ఏర్పాట్లు చేసిన పార్టీనేతలు

## దగ్గరుండి పర్యవేక్షించిన మంత్రి నాదెండ్ల

### శాసనసభలో దుమారం రేపిన

# జగదీశ్‌రెడ్డి వ్యాఖ్యలు

- స్పీకర్‌ను ఉద్దేశించి 'ఈ సభ నీ సొంతం కాదు..' అన్న బీఆర్ఎస్ సభ్యుడు
- 'మీరు పెద్ద మనిషిగా మాత్రమే ఆడ కూర్చున్నరు' అంటూ వ్యాఖ్య
- మాజీ మంత్రి వ్యాఖ్యలపై అధికారపక్ష సభ్యుల తీవ్ర అభ్యంతరం
- జగదీశ్‌రెడ్డి వ్యాఖ్యల్లో తప్పు ఏముందన్న బీఆర్ఎస్ సభ్యుడు హరీశ్‌రావు
- గందరగోళం నడుమ సభ వాయిదా.. సుమారు 3 గంటలపాటు ప్రతిష్టంభన



సభ తిరిగి ప్రారంభమైన తర్వాత జగదీశ్‌రెడ్డి సస్పెన్షన్‌కు డిప్యూటీ సీఎం, మంత్రుల డిమాండ్.. బడ్జెట్ సమావేశాలు ముగిసేవరకు సస్పెండ్ చేసిన స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్

హైదరాబాద్: బీఆర్ఎస్ ఎమ్మెల్యే జి.జగదీశ్‌రెడ్డి గురువారం శాసనసభలో స్పీకర్‌ను ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలు దుమారం రేపాయి. 'ఈ సభ నీ సొంతం కాదు..'




### తమిళనాడులో మరింత ముదిరిన

# భాషా వివాదం

- బడ్జెట్‌లో అధికారిక రూపాయి చిహ్నం తొలగింపు
- దాని స్థానంలో 'రూ' అర్థం వచ్చే తమిళ అక్షరం చేర్పు
- డీఎంకే ప్రభుత్వ మూర?త్వానికి పరాకాష్ట అన్న విపక్షం
- తమిళ భాషను ప్రోత్సహించే ప్రయత్నంగా చూడాలన్న డీఎంకే

చెన్నై, మార్చి 13: తమిళనాట భాషా వివాదం రోజుకో కొత్త మలుపు తిరుగుతోంది.

## తమిళనాడులో మరింత ముదిరిన

# భాషా వివాదం

తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ 2025-26 రాష్ట్ర వార్షిక బడ్జెట్ కోసం తయారుచేసిన లోగోలో అధికారిక రూపాయి చిహ్నాన్ని తొలగించి ఆ స్థానంలో తమిళ పదం రూబాయిని చేర్చి జాతీయ విద్యా విధానాన్ని(ఎన్ఈపీ) వ్యతిరేకించే విషయంలో తగ్గేది లేదని కేంద్రానికి మరోసారి స్పష్టం చేశారు. రాష్ట్ర అసెంబ్లీలో మార్చి 14న ప్రవేశపెట్టనున్న రాష్ట్ర వార్షిక బడ్జెట్‌కు సంబంధించిన టీజర్‌ను ముఖ్యమంత్రి ఎక్స్ వేదికగా షేర్ చేశారు. సమాజంలోని అన్ని వర్గాలకు ప్రయోజనం చేకూర్చే విధంగా తమిళనాడు సమగ్రాభివృద్ధిని కాంక్షిస్తూ బడ్జెట్‌ని రూపొందించినట్టు స్టాలిన్ ట్వీట్ చేశారు. ద్రవిడియన్ మోడల్, టీఎన్‌బడ్జెట్ 2025 హ్యాష్‌ట్యాగులతో విడుదల చేసిన బడ్జెట్ లోగోలో హిందీ అక్షరం ఆర్ స్ఫూర్తితో రూపొందిన అధికారిక రూపాయి చిహ్నం మాయమైంది. ఆ స్థానంలో తమిళ పదం రూబాయికి చిహ్నమైన రూ అనే తమిళ అక్షరం దర్శనమిచ్చింది. గత రెండు వార్షిక బడ్జెట్‌లలో మాత్రం అధికారిక రూపాయి చిహ్నమే లోగోలలో ఉండడం విశేషం. 2023-24 బడ్జెట్ లోగోలో కూడా అధికారిక రూపాయి చిహ్నమే ఉంది. దీన్ని ఐఐటీ-గువాహటి ప్రొఫెసర్ డిజైన్ చేశారు. ఆయన డీఎంకే నాయకుడు కుమారుడు కావడం గమనార్హం. జాతీయ కరెన్సీ చిహ్నాన్ని ఒక రాష్ట్రం తిరస్కరించడం చరిత్రలో ఇదే మొదటిసారి. ఎన్ఈపీ ప్రతిపాదించిన త్రిభాషా సూత్రాన్ని తమిళనాడు ప్రభుత్వం తీవ్రంగా వ్యతిరేకిస్తున్న నేపథ్యంలో ఈ పరిణామం చోటుచేసుకోవడం ప్రాధాన్యతను సంతరించుకుంది. అయితే, అధికారిక రూపాయి చిహ్నాన్ని రాష్ట్రం తిరస్కరించడంగా దీన్ని భావించరాదని డీఎంకే అధికార ప్రతినిధి ఏ శరవణన్ పేర్కొన్నారు. తమిళ అక్షరం రూ ఉపయోగించడం ద్వారా తమిళ భాషను ప్రోత్సహించే ప్రయత్నంగా చూడాలని ఆయన తెలిపారు.

**తమిళ ప్రజలను నవ్వులపాలు చేశారు: బీజేపీ**

అధికారిక రూపాయి చిహ్నాన్ని మార్చాలన్న తమిళనాడు ప్రభుత్వ నిర్ణయంపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కే అన్నామలై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారిక రూపాయి చిహ్నాన్ని మార్చాలని డీఎంకే ప్రభుత్వం నిర్ణయాన్ని ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ మూర?త్వానికి పరాకాష్టగా అన్నామలై అభివర్ణించారు. యావద్దేశం ముందు తమిళ ప్రజలను నవ్వులపాలు చేశారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏఐఏడీఎంకే అధికార ప్రతినిధి కోవై సత్యన్ స్పందిస్తూ ముఖ్యమంత్రి మూర?పు చర్యకు పాల్పడరాదని, రాష్ట్ర హక్కుల పేరిట ప్రజలను రెచ్చగొట్టరాదని చెప్పారు. రూపాయి చిహ్నాన్ని మార్చినందుకు స్టాలిన్‌పై బీజేపీ ఐటీ విభాగం అధిపతి అమిత్ మాలవీయ మండిపడ్డారు. డీఎంకే మాజీ ఎమ్మెల్యే కుమారుడైన ఉన్నత విద్యావంతుడు, డిజైనర్ ఉదయ కుమార్ ధర్మలింగం భారతీయ రూపాయి చిహ్నాన్ని రూపొందించారని, తమిళనాడు బడ్జెట్ నుంచి అధికారిక రూపాయి చిహ్నాన్ని తొలగించి ముఖ్యమంత్రి స్టాలిన్ తమిళ ప్రజలను అవమానించారని విమర్శించారు.

## రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

ఈ ప్రాజెక్టు ద్వారా బేతుపల్లి, లంకాసాగర్ ప్రాజెక్టులకు గోదావరి నీళ్లు చేరనున్నాయి. అలాగే, శ్రీరామ చంద్రుని కృపతో కొద్ది నెలల్లోనే గోదావరి జలాలను సాగు కోసం వినియోగించగలమని తెలిపారు. జిల్లా సత్తుపల్లి మండలం యతాలకుంట గ్రామంలో సీతారామ టన్నెల్ వద్ద వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ సత్తుపల్లి నియోజకవర్గ అభివృద్ధిపై విశేషాలు వెల్లడించారు. ఉమ్మడి రాష్ట్రంలో సత్తుపల్లికి ప్రత్యేక గుర్తింపు ఉందని, తాను రాజకీయ చైతన్యం వచ్చినప్పటి నుండి అభివృద్ధికి కృషి చేశానని అన్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ, మారుమూల ప్రాంతాల్లో రోడ్డు మార్గాలను విస్తృతంగా అభివృద్ధి చేశామని, ప్రస్తుతం ప్రతి గిరిజన గ్రామానికి రహదారులు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. విద్య కోసం పిల్లలు స్కూల్స్‌కు సులభంగా వెళ్లగలిగే పరిస్థితి రావడం తనకు ఆనందంగా ఉందని తెలిపారు. ప్రస్తుతం ప్రభుత్వానికి ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ, ప్రజలకు నమ్మకం కలిగే విధంగా నిర్ణయాలు తీసుకుంటే పెద్దగా ఇబ్బంది ఉండదని మంత్రి అభిప్రాయపడ్డారు. సత్తుపల్లిలో ఎలాంటి సమస్యలు లేవని, స్థానిక ఎమ్మెల్యే రాగమయి ప్రజల్లో ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారని తెలిపారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు 'పంటలు లాభసాటిగా ఉండేలా హార్టికల్చర్‌ను ప్రోత్సహించాలి. హార్టికల్చర్ చేయలేని స్థితిలో ఉంటే వరి పండించండి' అని సూచించారు. ఫామాయిల్ ధర గతంలో రూ.1200గా ఉండేదని, ప్రస్తుతం అది రూ.20,800కి పెరిగిందని తెలిపారు. అలాగే, ఉగాది నాటికి ఖమ్మం జిల్లాలోని కల్లూరు గూడెంలో ఫామాయిల్ ఫ్యాక్టరీకి శంకుస్థాపన చేయనున్నట్లు ప్రకటించారు. ఖమ్మం నుంచి రాజమండ్రికి గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణం ఆగస్టు 15నాటికి పూర్తి చేయనున్నట్లు మంత్రి తెలిపారు. దీనితో రవాణా వ్యవస్థ మరింత మెరుగుపడుతుందని, వ్యాపార అభివృద్ధికి తోడ్పడుతుందని పేర్కొన్నారు. 'నా మొట్ట మొదటి కోరిక సీతారామ ప్రాజెక్టు పూర్తి చేయడమే' అని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ముఖ్యమంత్రి సహాయ సహకారంతో ప్రాజెక్టు త్వరగా పూర్తి చేసి, రైతులకు నీటిని అందించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. సత్తుపల్లి అభివృద్ధిలో తమ ప్రభుత్వం కృషి చేస్తుందని, భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టనున్నట్లు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రకటించారు.

## నేడు జనసేన విజయకేతన సభ

కాకినాడ: జనసేన 12వ ఆవిర్భావ దినోత్సవ సభను శుక్రవారం పిఠాపురంలో జరుగనుంది. దీనికి అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. అంచనాలకు మించి విజయవంతం చేసేందుకు ఆ పార్టీ ఎక్కడికక్కడ పక్కా ఏర్పాట్లు చేసారు. పిఠాపురం నియోజకవర్గంలోని చిత్రాడలోని ఓ ప్రైవేటు లేఅవుట్‌లో రెండు లక్షల మంది కూర్చునేలా ఏర్పాట్లు సిద్ధంచేస్తోంది. రాష్ట్రంతోపాటు తెలంగాణ, బెంగళూరు, చెన్నై తదితర రాష్ట్రాల నుంచి లక్షల మంది సభకు వస్తారని అంచనా. దీంతో స్వయంగా మంత్రి నాదెండ్ల మనోహర్ కాకినాడ లోనే మకాం వేసి ఏర్పాట్లు పర్యవేక్షించారు. సభకు వచ్చే వీరికి ఎక్కడా ఏ ఇబ్బంది ఎదురు కాకుండా వేలాదిమంది పోలీసులు, అంబులెన్స్‌లు, భోజన వసతి కల్పిస్తున్నారు. ఉమ్మ డి తూర్పుగోదావరి జిల్లా రాజకీయంగా సెంటి మెంట్‌గా మారిన నేపథ్యంలో ఇక్కడి నుంచే తన విజయకేతన సభను నిర్వహించాలని నిర్ణ యించింది. దీంతో పవన్ సైతం సభావేదికకు విజయకేతన సభ అని స్వయంగా నామకరణం చేశారు. అలాగే సభకు మూడు ప్రవేశ ద్వారా లు ఏర్పాటుచేయగా, వాటికి పిఠాపురం రాజా శ్రీరాజా సూర్యారావు బహదూర్, విద్యాదాత మల్లాడి సత్యలింగం నాయకర్, అపర అన్న పూర్ణ డొక్కా సీతమ్మల పేర్లు పెట్టడం ద్వారా ఉమ్మడి జిల్లాకు తగిన ప్రాధాన్యం కల్పించారు. రాజకీయంగా ఇన్నేళ్లల్లో ఎన్నో ఆటుపోట్లను చూసిన జనసేనకు 2024 ఎన్నికలు కనివినీ ఎరుగని విజయాన్ని కట్టబెట్టడం, తొలిసారి అధికారంలోకి రావడంతో సాకారమైన కలను అచ్చొచ్చిన గోదావరి జిల్లా నుంచే పంచుకోవాలనే ఉద్దేశంతో ఇక్కడే సభ నిర్వహిస్తున్నారు.

# శాసనసభలో దుమారం రేపిన జగదీశ్‌రెడ్డి వ్యాఖ్యలు

(మొదటి పేజీ తరువాయి)

అని ఆయన అనడంతో ఒక్కసారిగా వాతావరణం వేడెక్కింది. అధికార, ప్రతిపక్ష సభ్యుల నినాదాలు, అరుపులతో సభ దద్దరిల్లింది. దళిత స్పీకర్‌ను అవమానించిన, ఏక వచనంతో సంబోధించిన జగదీశ్‌రెడ్డిని సస్పెండ్ చేయాలని కాంగ్రెస్ సభ్యులు డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో జగదీశ్‌రెడ్డిని స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ బడ్జెట్ సమావేశాలు ముగిసేవరకు సస్పెండ్ చేశారు. ఉదయం గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే చర్చలో పాల్గొన్న బీఆర్ఎస్ సభ్యుడు జగదీశ్‌రెడ్డి.. స్పీకర్‌ను ఉద్దేశించి 'ఈ సభ మనందరిది. మనందరికీ సమాన హక్కులున్నాయి. మనందరి తరఫున మీరు పెద్ద మనిషిగా మాత్రమే ఆడ కూర్చున్నరు తప్ప ఈ సభ నీ సొంతం కాదు..' అని వ్యాఖ్యానించడం వివాదానికి దారితీసింది. కాంగ్రెస్ సభ్యులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. జగదీశ్‌రెడ్డి మాట్లాడిన ప్రతిపదం వెనక్కి తీసుకోవాల్సిందేనని శాసనసభా వ్యవహారాల మంత్రి శ్రీధర్‌బాబు డిమాండ్ చేశారు. దూషించినందుకు ఆయనతో పాటు బీఆర్ఎస్ పార్టీ క్షమాపణ చెప్పాల్సిందేనన్నారు. దళిత స్పీకర్‌ను అవమానించిన జగదీశ్‌రెడ్డిని సస్పెండ్ చేయాల్సిందేనని కాంగ్రెస్ దళిత సభ్యుడు అడ్లూరి లక్ష్మణ్ డిమాండ్ చేశారు. స్పీకర్‌ను ఏకవచనంతో సంబోధించారని తప్పుబట్టారు. మొత్తం దళిత జాతికి క్షమాపణ చెప్పాలన్నారు. బీఆర్ఎస్‌కి దళితుల పట్ల చిన్నచూపు అని విమర్శించారు. గతంలో కాంగ్రెస్ సభ్యుడు సంపత్‌కుమార్ పేపర్లు పైకి విసిరేస్తే నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం శాశ్వతంగా సభ్యత్వం రద్దు చేసిందని గుర్తు చేశారు.

ఈ నేపథ్యంలో అధికార, విపక్ష సభ్యుల మధ్య తీవ్ర వాదోపవాదాలు చోటు చేసుకున్నాయి. గందరగోళం నెలకొనడంతో స్పీకర్ సభను వాయిదా వేశారు. సుదీర్ఘ విరామం తర్వాత సభ ప్రారంభం కాగా డిప్యూటీ సీఎం, పలువురు మంత్రులతో పాటు అధికార పక్ష సభ్యులు మాట్లాడారు. జగదీశ్‌రెడ్డిని సస్పెండ్ చేయాలని కొందరు, బహిష్కరించాలని కొందరు డిమాండ్ చేశారు. తమకు మాట్లాడేందుకు అవకాశం ఇవ్వాలని బీఆర్ఎస్ సభ్యులు కోరినా స్పీకర్ వారికి అవకాశం ఇవ్వలేదు. ఈ నేపథ్యంలో శాసనసభా వ్యవహారాల మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు సస్పెన్షన్ తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. అనంతరం ఈ సెషన్ మగిసేవరకూ జగదీశ్‌రెడ్డిని సస్పెండ్ చేస్తున్నట్టు సభాపతి ప్రకటించారు. ఆ తర్వాత కూడా అధికార విపక్షాల మధ్య తీవ్ర వాగ్వాదం చోటు చేసుకుంది. సస్పెన్షన్‌పై మాట్లాడేందుకు అవకాశం ఇవ్వాలని బీఆర్ఎస్ సభ్యులు పట్టుబట్టారు. స్పీకర్ పోడియం వైపు దూసుకెళ్ళారు. అయినా అవకాశం ఇవ్వకపోవడంతో మూకుమ్మడిగా సభ నుంచి నిష్క్రమించారు.

**అసలేమైంది..?**

ఉదయం గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై జగదీశ్‌రెడ్డి మాట్లాడుతుండగా (ఈ సమయంలో 4 బర్రెల కథ చెప్పారు)..అధికార పక్షం (మధ్యలో) మాట్లాడకుండా ఉండాలంటే చర్చను పక్కదారి పట్టించవద్దని స్పీకర్ అన్నారు. దీంతో 'నేను గవర్నర్ ప్రసంగంపై చర్చ నుంచి అక్షరం పక్కకు పోయినట్టు తేల్చండి.

ఈ సభలో ఉండమంటే ఉంటా..పొమ్మంటే పోతా..' అంటూ జగదీశ్‌రెడ్డి ఆవేశంతో తన చేతిలో ఉన్న నోట్స్‌ను కుర్చీకేసి విసిరికొట్టారు. దీంతో స్పీకర్‌ని బెదిరిస్తూ చేసిన వ్యాఖ్యలను జగదీశ్‌రెడ్డి వెనక్కి తీసుకోవాలని మంత్రి శ్రీధర్‌బాబు డిమాండ్ చేశారు. 'అసహనానికి గురికాకుండా సహనంతో మాట్లాడండి. సభా సాంప్రదాయాలను కాపాడండి. మీరు సీనియర్ శాసనసభ్యులు. మంత్రిగా పదేళ్లు పని చేశారు. మీరీ విధంగా మాట్లాడడం, సభా సాంప్రదాయాలను తప్పుదోవ పట్టించడం మంచిది కాదు..' అని జగదీశ్‌రెడ్డిని ఉద్దేశించి స్పీకర్ అన్నారు. 'ఏ సభా సాంప్రదాయానికి విరుద్ధంగా మాట్లాడానో మీరు చెబితే ఆ తర్వాత నేను మాట్లాడుతా..' జగదీశ్‌రెడ్డి అన్నారు. దీంతో 'నన్ను ప్రశ్నించడమే సభా సాంప్రదాయాలకు విరుద్ధం' అని స్పీకర్ పేర్కొన్నారు. ఈ నేపథ్యంలోనే జగదీశ్‌రెడ్డి వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. దీంతో సభలో వాతావరణం వేడెక్కింది.

# వచ్చే నాలుగేళ్లు విద్యుత్ చార్జీలు పెంచం

(మొదటి పేజీ తరువాయి)

గురువారం శాసనసభలో విద్యుత్ రంగంపై జరిగిన లఘు చర్చలో చంద్రబాబు ప్రసంగించారు. "గత వైసీపీ ప్రభుత్వ తప్పుడు నిర్ణయాలు, ఒక వ్యక్తి(జగన్) మూర?పు చర్యల వల్ల రాష్ట్ర విద్యుత్ రంగంపై వేల కోట్ల రూపాయల భారం పడింది. ప్రజలు విద్యుత్ బిల్లులు ముట్టుకుంటే షాక్ కొట్టేలా తొమ్మిది సార్లు ధరలు పెంచిన ఘనత వైసీపీ ప్రభుత్వానికే దక్కింది. ఈ రంగంలో ముప్పై సంవత్సరాల క్రితమే సంస్కరణలు టీడీపీ తెచ్చింది. ఆ ఫలితాలను సొమ్ము చేసుకున్న కాంగ్రెస్ పార్టీ 2004లో ఉచిత విద్యుత్ పేరుతో తిరోగమనంలోకి ఆ రంగాన్ని తీసుకెళ్లింది. రాష్ట్ర విభజన తర్వాత లోటు విద్యుత్‌ను పూడ్చి 2018నాటికి మిగులు విద్యుత్ స్థాయికి టీడీపీ తీసుకొచ్చింది. అయితే, గత ఐదేళ్లలో అరాచక ప్రభుత్వం మళ్లీ విద్యుత్ రంగాన్ని తిరోగమనంలోని తీసుకెళ్లింది. కమీషన్ల కోసం పీపీఏలు రద్దు చేసుకుని. కేంద్రం చెప్పినా వినకుండా, హైకోర్టు మొట్టికాయలు వేసినా మొండిగా ముందుకెళ్లి అన్యాయంగా ప్రజల సొమ్ము 9వేల కోట్ల రూపాయలను ఒప్పందాల రద్దుకు చెల్లించింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కీలకమైన విద్యుత్ రంగాన్ని సంస్కరిస్తున్నాం. వృథా తగ్గించి, ఉత్పత్తి పెంచి నాణ్యమైన విద్యుత్ రైతులకు పగటి పూట తొమ్మిది గంటలు ఇస్తున్నాం. ఇంధన రంగంలో పది లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు సాధించనున్నాం. రాబోయే నాలుగేళ్లలో విద్యుత్ చార్జీలు పెంచబోమని ప్రజలకు మాటిస్తున్నాను." అని చంద్రబాబు తెలిపారు. ఇంకా ఆయన ఏమన్నారంటే.. "ప్రజలనే విద్యుత్ ఉత్పత్తిదారులుగా తీర్చిదిద్ది కరెంటు స్వాపింగ్ విధానానికి శ్రీకారం చుడతాం. రాష్ట్రంలోని ప్రతి ఇంటిపై సోలార్ విద్యుత్ పలకలు ఏర్పాటు చేసి సొంత అవసరాలకు ఉత్పత్తి చేసుకునేలా ప్రోత్సహిస్తాం. మిగిలిన విద్యుత్‌ను ప్రభుత్వమే యూనిట్ రూ.2.09తో కొనుగోలు చేస్తుంది. ప్రభుత్వాలకు ఇప్పటి వరకూ ఎక్సైజ్, మైనింగ్, పెట్రోల్, డీజిల్ లాంటి వాటితోనే ఆదాయం అధికంగా ఉంది. ఇప్పుడు విద్యుత్ కూడా ఆదాయం తెచ్చిబెట్టబోతోంది. రాష్ట్రంలో 160గిగావాట్ల మేర పునరుత్పాదక విద్యుత్ ఉత్పత్తి లక్ష్యంగా నిర్దేశించుకున్నాం. విద్యుత్ రంగంలో ఇప్పటికే ఐదు లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయి. తద్వారా 3.70లక్షల మందికి ఉద్యోగాలు వచ్చాయి." "రాష్ట్రంలో విద్యుత్ ఉత్పత్తిపై దృష్టి సారించాం. యూనిట్ కొనుగోలు ధరను 5.16రూపాయల నుంచి 4.80రూపాయలకు తగ్గిస్తాం. భూతాపం వల్ల గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి కోసం ప్రయత్నాలు ముమ్మరం అయ్యాయి. కృష్ణపట్నం స్టేజ్ 2, వీటీపీఎస్ స్టేజ్ 5, పోలవరం హైడ్రో పవర్ లాంటి ప్రాజెక్టుల నిర్మాణంలో గత ప్రభుత్వం చేసిన జాప్యం వల్ల అదనపు భారం పడుతోంది. ఒక అసమర్థుని వల్ల రూ.62,826కోట్ల అప్పు... రూ.1,12,422 కోట్లకు పెరిగింది. ఉత్పత్తి ప్రాజెక్టులకు ప్రాధాన్యం ఇస్తున్నాం. ప్రజలపై భవిష్యత్తులో భారం పడకుండా దూరదృష్టితో వ్యవహరిస్తున్నాం. రాబోయే ఐదేళ్లలో జెన్‌కో ద్వారా మనకు అవసరమైన విద్యుత్ ఉత్పత్తి చేసుకోవడానికి 1.07 కోట్ల విలువైన ప్రాజెక్టులు పూర్తి చేయబోతున్నాం. ఎలక్ట్రిక్ వాహనాల వినియోగంలో ఇప్పటివరకు వెనుకబడి ఉన్నాం. దీనిని అధిగమించడం కోసం రాష్ట్రంలో ప్రతి 30 కిలోమీటర్ల దూరంలో ఒక చార్జింగ్ స్టేషన్ ఏర్పాటు చేయబోతున్నాం. ట్రాన్స్ మిషన్ కెపాసిటీ పెంపునకు రూ.16,500కోట్లు ఖర్చు చేయబోతున్నాం." అని సీఎం వెల్లడించారు. పెరుగుతున్న విద్యుత్ వినియోగాన్ని దృష్టిలో పెట్టుకుని నాణ్యమైన కరెంటు సరఫరా చేసేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తోందని ఆ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. గడిచిన తొమ్మిది నెలల్లో 40వేల కొత్త విద్యుత్ కనెక్షన్లు ఇచ్చామని, మరో పాతిక వేలు ఇవ్వబోతున్నామని చెప్పారు. విద్యుత్ రంగంపై చర్చ సందర్భంగా మాట్లాడిన సభ్యులు కళా వెంకట్రావ్, ప్రత్తిపాటి పుల్లారావు, జయ నాగేశ్వరరెడ్డి, పులివర్తి రామాంజినేయులు, వసంత కృష్ణప్రసాద్, పార్థసారథి, బండారు సత్యానందం, కాల్వ శ్రీనివాసులు సభ దృష్టికి తీసుకొచ్చిన పరిష్కరిస్తామని మంత్రి గొట్టిపాటి బదులిచ్చారు.

## ఏపీఎల్‌కు గ్రీన్ రేషన్ కార్డులు

(మొదటి పేజీ తరువాయి)

హైదరాబాద్: రాష్ట్రంలో దారిద్ర్యరేఖకు దిగువన (బీపీఎల్) ఉన్నవారితోపాటు దారిద్యరేఖకు ఎగువన (ఏపీఎల్) ఉన్నవారికి కూడా రేషన్‌కార్డులు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. అయితే ఏపీఎల్ వారికి ఇచ్చే రేషన్‌కార్డులపై సబ్సిడీతో కూడిన ఎలాంటి సరుకుల సరఫరా ఉండదు. వారికి సన్నబియ్యాన్ని ఇవ్వాలని భావిస్తున్నా.. బియ్యం సేకరణ ధర, నిర్వహణ చార్జీలను కలిపి రేషన్ షాపుల్లో విక్రయించాలని యోచిస్తోంది. ఈ అంశాన్ని నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అసెంబ్లీ లాబీల్లో తనను కలిసిన మీడియాకు చెప్పారు. ప్రస్తుతం ఉన్న తెల్లరేషన్ కార్డులను మూడు రంగుల్లో జారీచేయాలని, గులాబీ కార్డులను గ్రీన్‌కార్డులుగా మార్చాలని నిర్ణయించినట్లు చెప్పారు. ఏపీఎల్‌కు ఇచ్చే కార్డులు ప్రస్తుతానికి గుర్తింపుకార్డులుగా మాత్రమే ఉపయోగపడతా యని అన్నారు. ఉచితంగా సన్నబియ్యం ఇచ్చే కార్డులపై ఎవరెవరి ఫొటోలు ఉండాలన్నది ప్రస్తుతానికి బయటపెట్టలేమని పేర్కొన్నారు.

చిప్‌తో కూడిన స్మార్ట్ రేషన్‌కార్డుల కోసం టెండ ర్లు ఆహ్వానించినట్లు మంత్రి ఉత్తమ్ చెప్పారు. కార్డుల డిజైన్ కూడా పూర్తయిందని తెలిపారు. వచ్చేనెలలో స్మార్ట్ రేషన్‌కార్డుల పంపిణీ ప్రక్రియ ప్రారంభించనున్నట్లు చెప్పారు. సన్నబియ్యం పంపిణీకి ఇంకా పూర్తిస్థాయిలో సమాయత్తం కాలేదని.. మే నుంచి బియ్యం పంపిణీకి ఏర్పాట్లు చేస్తున్నట్లు వెల్లడించారు. ఖరీఫ్ సీజన్‌లో 155 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి అయితే.. రబీ సీజన్‌లో 80 నుంచి 85 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం వస్తుందని అంచనా వేసినట్లు చెప్పారు. తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న చర్యల వల్ల దేశవ్యాప్తంగా సన్నబియ్యం ధరలు పడిపోయాయని మంత్రి వ్యాఖ్యానించారు. తెలంగాణలో సన్నబియ్యం కిలో రూ.60 %-% 65 వరకు ఉంది కదా? అని ఒక విలేకరి ప్రశ్నించగా.. అవి మరీ ఖరీదైన బియ్యం అయి ఉండవచ్చని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రస్తుతం 80 కోట్ల మందికి ఉచితంగా ఇస్తున్న బియ్యం తినే స్థితిలో లేకపోతే.. అదంతా జాతీయ వ్యర్థంగా (నేషనల్ వేస్ట్) మారుతుందని సీఎం రేవంత్‌రెడ్డి, తాను ఇటీవల ఢిల్లీలో కేంద్ర మంత్రి ప్రహ్లాద్‌జోషిని కలిసినప్పుడు చెప్పామని ఉత్తమ్ తెలిపారు. రేషన్ షాపుల్లో ప్రస్తుతం దొడ్డు బియ్యానికి ఇస్తున్న సబ్సిడీతోపాటు సన్నబియ్యానికి అదనంగా అయ్యే వ్యయాన్ని కూడా ఇవ్వాలని కేంద్రమంత్రిని కోరితే ఆయన సానుకూలంగా స్పందించి, ప్రతిపాదనలు పంపాలని కోరినట్లు వెల్లడించారు. దొడ్డు బియ్యానికి కిలో దాదాపు రూ.33 పైగా వ్యయం అవుతుంటే, సన్నబియ్యానికి కిలో రూ.47 వరకు అవ్వొచ్చని పేర్కొన్నారు.

# తెలంగాణ అభివృద్ధికి బీజేపీ అడ్డుపడుతోంది

అధికారం చేపట్టిన తర్వాత అన్నీ సర్దుకోవడానికి రెండేళ్లు సమయం పడుతుంది. వైఎస్ రాజశేఖరరెడ్డి, చంద్రబాబు ఇలా ఎవరి పాలనైనా చూడండి.. గత పాలకులు పరిపాలించిన దానిని చక్కదిద్దడానికే రెండేళ్లు సమయం పట్టింది. ఓ పక్క రాష్ట్రాన్ని సర్దుకుంటూ మరోపక్క ప్రతీ హామీని అమలుచేస్తూ ముందుకెళ్తున్నా'అని చెప్పారు. 'కేంద్ర మంత్రివర్గంలో పనిచేసే వాళ్లు ఎవరైనా సొంత రాష్ట్రాల సమస్యలను లేవనెత్తుతారు. ఆయా రాష్ట్రాలకు అండగా నిలుస్తారు. నిర్మలా సీతారామన్ అలాగే చెన్నై మెట్రోను సాకారం చేశారు. కానీ, మన కిషన్‌రెడ్డి రాష్ట్రానికి సంబంధించిన అంశాలేవీ పట్టించుకోరు. నేను ముఖ్యమంత్రిని కాబట్టే కదా? అందరూ నన్ను టార్గెట్ చేస్తోంది. కిషన్‌రెడ్డి కేంద్ర మంత్రి కాబట్టే ఆయనను టార్గెట్ చేస్తున్నాం. రాష్ట్రానికి ఏం తెచ్చారని అడిగితే తప్పేంటి? మూసీ, ట్రిపుల్ ఆర్, మెట్రో ఇలా ఎన్నో ప్రాజెక్టుల విషయంలో కేంద్రంతో ఆయన ఏమైనా మాట్లాడారా? ఆయన కేంద్రంతో మాట్లాడి అనుమతులు తెప్పిస్తే పనులు మొదలుపెట్టొచ్చు. కిషన్‌రెడ్డి రాష్ట్రం కోసం మాట్లాడరు, మరో మంత్రి బండి సంజయ్ ఒక నిస్సహాయ మంత్రి 'అంటూ రేవంత్ వ్యాఖ్యానించారు. మూడు భాషల విధానాన్ని రేవంత్‌రెడ్డి తప్పుబట్టారు. 'అసలు హిందీ జాతీయ భాష ఏంటి? మీరు అనుకుంటే సరిపోతుందా? హిందీ అనేది దేశంలో ఎక్కువ మంది మాట్లాడే భాష. ఆ తర్వాత అత్యధికమంది మాట్లాడే భాష తెలుగే. మూడో వరుసలో బెంగాల్ భాష ఉంటుంది. మీరు హిందీ మాట్లాడతారు కదా? అందరూ అదే మాట్లాడాలంటే ఎలా?'అని రేవంత్ అన్నారు. 'గాంధీ కుటుంబంతో సీఎంకు సాన్నిహిత్యం లేదని ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలన్నీ అవాస్తవం. గాంధీ కుటుంబంతో అందరూ అనుకునేదానికంటే ఎక్కువే సాన్నిహిత్యం ఉంది' అని తెలిపారు. 'రూ.7 లక్షల కోట్లు అప్పు ఉన్నప్పుడు ఆ విషయాన్ని ప్రజలకు చెప్పకపోతే ఎలా? పదవుల విషయంలో నేను సమీకరణాలను చూడలేదు, కేవలం నేను ఇచ్చిన మాటనే చేశా. రాజ్యసభ ఎంపీ, ఎమ్మెల్సీ, వివిధ చైర్మన్ పదవులు అన్నీ కూడా పార్టీ కోసం కష్టపడిన వారికే ఇచ్చాను. విజయశాంతి ఎన్నికల్లో పోటీ చేయనన్నారు, ఆమె పార్టీకోసం ఎంతో కాలం కష్టపడి పనిచేశారు అందుకే ఆమెకు ఎమ్మెల్సీ ఇచ్చారు.నేను ఇక్కడ కులగణన చేశాను మరి ఏపీలో బీజేపీ అధికారంలో ఉంది అక్కడ ఎందుకు చేయడం లేదు? కేసీఆర్ అసెంబ్లీలో జరిగే చర్చలకు కూడా రావాలి. ఓన్‌ట్యాక్స్ రెవెన్యూలో తెలంగాణ దేశంలోనే నంబర్‌వన్ స్థానంలో ఉంది. రాష్ట్రంలో నిరుద్యోగం గణనీయంగా తగ్గింది. నేను 2029 ఎన్నికలకు వెళ్లేటప్పుడు ప్రజలే ఈ విషయాలన్నీ గమనిస్తారు. చెప్పినవి చేస్తే వాళ్లే మనకు అండగా నిలుస్తారు'అని రేవంత్ చెప్పారు. వచ్చే మే నెలలో హైదరాబాద్‌లో మిస్ వరల్డ్ పోటీలు నిర్వహిస్తున్నామని, ఆ ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు.

సామాన్యుడి ఆయుధం
T/AP/2024/0304/1072/41
3
అస్త్రం
ANDHRA PRADESH
prajalaastram999@gmail.com
ప్రకాశం - బాపట్ల
శుక్రవారం 14-3-2025

# మహా కవయిత్రి మొల్లమాంబ సేవలు మరువలేనివి

## శాలివాహన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జయంతి వేడుకలు



కనిగిరి అస్రం ప్రతినిధి : మహా కవయిత్రి మొల్లమాంబ సేవలు మరువలేనివని మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ అన్నారు. గురువారం స్థానిక ఎంజీర్ కళ్యాణమండపం నందు ఆమె జయంతి వేడుకలు శాలివాహన సంఘం, బీసీ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘ నాయకులు పట్నం నర్సింహులు, కొర్రపాటి ఓబులేసు మాట్లాడుతూ పూర్వం మహిళలు బయటకు రాలేని సమయంలో ఒక మహిళగా బయటకు వచ్చి విద్యనభ్యసించి వాల్మీకి రామాయణ మహా గ్రంధాన్ని తెలుగులోకి అనువదించిన గొప్ప మహిళా కవయిత్రి మొల్లమాంబ అని అన్నారు. సంస్కృతంలో ఉన్న వాల్మీకి రామాయణాన్ని తేనెలొలికే అచ్చమైన తెలుగులో రచించిన ఖ్యాతి మహా కవయత్రి మొల్లమాంబ కే దక్కుతుందని, తొలి తెలుగు కవయిత్రిగా తనకంటూ ప్రత్యేక స్థానం పదిలపరుచు కుందని వారు అన్నారు. తెలుగు ఉపాధ్యాయులు అంకమ్మరావు మాట్లాడుతూ మహా మహా పండితులు సైతం మొల్ల రామాయణాన్ని ప్రామాణికంగా ఉదాహరిస్తూ ఉంటారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కనిగిరి మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ మొల్ల మాంబా యొక్క గొప్పతనాన్ని వివరించి ఆమె విగ్రహానికి మునిసిపల్ పరిధిలో స్థలాన్ని కేటాయిస్తానని హామీ చెప్పారు. ఈ కార్యక్రమంలో శాలివాహన సంఘ నాయకులు , గొట్టం అంజి కుమార్, చీమలదిన్నె మాధవ, అబ్బూరి రామయ్య, దగ్గుపాటి మహాలక్ష్మమ్మ, బాపనపల్లి మాల్యాద్రి, పిడతల తిరుపతయ్య, డివి నారాయణ, చిరంజీవి, మాలపాటి సంజీవయ్య, సిద్దు చేత రాజు పల్లి బాలకోటేసు, ధనుంజయ్, సుధాకర్, కొర్లపాటి నవీన్ శాలివాహన మహిళలు, మరియు బీసీ సంఘ నాయకులు పల్లా మాలకొండయ్య, దేవరాజు గట్టు శివ కాశయ్య, దేపూరి వెంకటేశ్వర్లు, చెరుకూరి చిన్న కాశయ్య, వెనిచర్ల శ్రీనివాసులు , చింతలపూడి వాసుదేవరావు, చింతలపూడి సాగర్, బొప్పరాజు సుబ్బారావు, కండ్లకుంట గురు ప్రసాద్, సిద్ధాంతి బారాయి మామ్, పొట్టేళ్ల మాలకొండయ్య, కోమటిగుంట బాబురావు, విజయ్, వనమాలి, కృష్ణారావు, చింతలపూడి తిరుపాలు, టీచర్ పూర్ణచంద్రరావు, పెన్నా వెంకటేశ్వర్లు, కొబ్బరి బోందాల సుబ్బారావు, గంగరాజు యాదవ్, పులి రాయుడు, కాసుల శ్రీరాములు యాదవ్, పాల్గొన్నారు.

## ప్రజలందరికీ హోలీ శుభాకాంక్షలు తెలిపిన గూడంశెట్టి రవి,ఆర్ కె వలి





చంద్రశేఖరపురం ఆస్త్రం మార్చి 13: హోలీ పండుగ సందర్భంగా ప్రజలందరికీ చంద్రశేఖరపురం మండల జనసేన పార్టీ నాయకులు గూడంశెట్టి రవికుమార్ తెలుగుదేశం పార్టీ నాయకులు ఆర్ కె వలి శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని రసాయన రంగులకు బదులు సహజ సిద్ధ రంగులతో సురక్షితముగా హోలీ పండుగ జరుపుకోవాలని కోరారు హోలీ పండుగ వచ్చిందంటే ఆ ఉత్సాహము ఎంత రంగుల మయముగా ఎంతో ఆనందోత్సలతో జరుపుకుంటామని అన్నారు. వసంతోత్సవములతో మొదలయ్యే ఈ పండుగ ప్రతి ఇంటికి నిత్య వసంతాలను తీసుకురావాలని సుఖ సంతోషాలతో పండుగను జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ ప్రజలందరికీ హోలీ శుభాకాంక్షలు తెలిపారు

## నాట్స్ తెలుగు సంబరాలకు నారాయణరెడ్డి కి ఆహ్వానం



చంద్రశేఖరపురం అస్త్రం మార్చి 13: అమెరికా లోని ఫ్లోరిడా నగరంలో జూలై 4,5,6 తేదీలలో జరిగే నాట్స్ అమెరికా తెలుగు సంబరాలకు హాజరు కావాలని మాజీ సొసైటీ అధ్యక్షులు బోయళ్ల నారాయణరెడ్డి కి ఉత్తర అమెరికా తెలుగు సంఘం (నాట్స్ )అధ్యక్షులు పాములపాటి మదన్ మోహన్ ఆహ్వాన పత్రికను అందజేశారు.నాట్స్ ఆధ్వర్యంలో అమెరికా తెలుగు సంబరాలు ఎంతో వైభవంగా నిర్వహిస్తున్నామని తప్పని సరిగా హాజరు కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీఎస్ పురం ఉప సర్పంచ్ పాములపాటి నరసయ్య , గ్రంధి హేమ సుందరం తదితరులు పాల్గొన్నారు

## ఓటర్ లిస్టులో క్వాలిటీ ఉండాలి

### ఎలక్ట్రో రోల్ రిజిస్ట్రేషన్ అధికారి



చీమకుర్తి అస్త్రం ప్రతినిధి : ఓటర్ లిస్టు క్వాలిటీ గా ఉండాలని సంతనూతలపాడు నియోజకవర్గ ఎలక్ట్రోల్ రిజిస్ట్రేషన్ అధికారి సూచించారు.సంతనూతలపాడు (ఎస్సీ), అసెంబ్లీ నియోజక వర్గం వారు గురువారం చీమకుర్తి తహసీల్దార్ కార్యాలయంలో 4 మండలాల రాజకీయ పార్టీ నాయకులు, అసిస్టెంట్ ఎలెక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారులు %ఊ% తహసీల్దారు ఎలక్షన్ సూపర్వైజర్ లకు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం లో ఓటరు లిస్ట్ లో నాణ్యత పూర్తిగా ఉండలని సూచించారు. నెలలో మూడవ వారం రాజకీయ పార్టీ నాయకులతో నియోజకవర్గస్థాయి సమావేశం పెట్టాలని ఆదేశించారు. 800 నుండి 1200 ఓటర్ల కంటే ఎక్కువ ఓటర్లు ఉంటే కొత్త పోలింగ్ స్టేషన్ ఏర్పాటు చేయాలన్నారు.

## విభిన్న ప్రతిభావంతులకు దుప్పట్లు మరియు పండ్లు పంపిణీ

### పంపిణీ చేసిన రిటైర్డ్ డాక్టర్ ఏలూరి రాజేంద్రప్రసాద్



చంద్రశేఖరపురం అస్త్రం మార్చి 13: చంద్రశేఖరపురం పట్టణం లోని భవిత కేంద్రం లో చదువుతున్న విభిన్న ప్రతిభావంతులకు పెద్ద గోగులపల్లి గ్రామమునకు చెందిన ఏలూరి బసవమ్మ వర్ధంతి సందర్భంగా కుమారుడు రిటైర్డ్ డాక్టర్ ఏలూరి రాజేంద్రప్రసాద్ దుప్పట్లు మరియు పండ్లు పంపిణీ చేశారు ఈ సందర్భంలో ఆయన మాట్లాడుతూ విభిన్న ప్రతిభావంతుల బంగారు భవిష్యత్తుకు భవిత కేంద్రాలు బాసటగా నిలుస్తాయని బాగా చదివి ఉత్తీర్ణత సాధిస్తే మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు ఈ సందర్భంగా భవిత కేంద్ర సిబ్బంది డాక్టర్ ఏలూరి రాజేంద్రప్రసాద్ ను అభినందించారు ఈ కార్యక్రమంలో భవిత కేంద్ర సిబ్బంది వైద్య సిబ్బంది విభిన్న ప్రతిభావంతులు పాల్గొన్నారు



## హోలీ శుభాకాంక్షలు తెలిపిన ఐటీడీపి కోఆర్డినేటర్ మాదినేని శ్రీనివాసులు

చంద్రశేఖరపురం ఆస్త్రం మార్చి 13: హోలీ పండుగ సందర్భంగా ప్రజలందరికీ చంద్రశేఖరపురం మండల ఐటీడీపి కోఆర్డినేటర్ మాదినేని శ్రీనివాసులు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని రసాయన రంగులకు బదులు సహజ సిద్ధ రంగులతో సురక్షితముగా హోలీ పండుగ జరుపుకోవాలని కోరారు హోలీ పండుగ వచ్చిందంటే ఆ ఉత్సాహము ఎంత రంగుల మయముగా ఎంతో ఆనందోత్సలతో జరుపుకుంటామని అన్నారు. వసంతోత్సవములతో మొదలయ్యే ఈ పండుగ ప్రతి ఇంటికి నిత్య వసంతాలను తీసుకురావాలని సుఖ సంతోషాలతో పండుగను జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ ప్రజలందరికీ హోలీ శుభాకాంక్షలు తెలిపారు.



## అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం సీజ్

ఒంగోలు అస్రం ప్రతినిధి : పేదలకు అందాల్సిన రేషన్ బియ్యం అక్రమంగా తరలిస్తుండగా సీజ్ చేసినట్లు ఎన్ఫోర్స్మెంట్ డీటీ రాజ్యలక్ష్మి తెలిపారు. ఆమె అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. చీరాల వైపు నుండి ఒంగోలు వస్తున్న లారీని పట్టుకొని తనిఖీ చేయగా 700 బస్తాల రేషన్ బియ్యం లభించిందన్నారు. ఈ సందర్భంగా డిటి రాజ్యలక్ష్మి మాట్లాడుతూ తమకు అందిన సమాచారం మేరకు చదలవాడ నుండి త్రోవగుంట వరకు లారీని వెంబడించి లారీ నిలుపుదల చేసి తనిఖీ చేయగా రేషన్ బియ్యం గా గుర్తించమన్నారు. లారీని అదుపులోకి తీసుకొని ఒంగోలు ఎమ్మెల్యేస్ పాయింట్ కు తరలించమని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

## ఘనంగా ల్యాబ్ టెక్నీషియన్ డే

### సంబరాలు జరుపుకున్న ల్యాబ్ టెక్నీషియన్స్



చోడవరం అస్త్రం ప్రతినిధి : స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రం లో ఈరోజు ల్యాబ్ టెక్నీషియన్ డే కేక్ కట్ చేసి ఘనం గా జరుపుకున్నారు.కేక్ ని హాస్పిటల్ ప్రధాన వైద్యాధికారి, ల్యాబ్ టెక్నీషియన్స్ సంయుక్తంగా కట్ చేసారు.ఈ సందర్బంగా డాక్టర్. ఎం. ఫణి కుమార్ మాట్లాడుతూ లేబటెక్నీషియన్స్ అందరు అంకిత భావంతో పనిచేస్తూ రోగులకు సకాలంలో రిపోర్ట్స్ ఇస్తున్నారని వారందర్నీ అభినందించారు. ల్యాబ్ లో జన రల్ పరీక్షలు తో పాటు హెచ్. ఐ. వి, టీ బీ నిర్ధారణ పరీక్ష లు, చేస్తున్నారు.ఈ సందర్బంగా ల్యాబ్ టెక్నీషియన్ గుదే. రవి కుమార్ మాట్లాడుతూ పేద ప్రజలు అంతా ఆసుపత్రి లో చేసే రక్త పరీక్షలు ఉపయోగించు కోవాలని కాబట్టి వైద్యాది కారులు అవసరం అయిన వారందరకు వ్రాయాలని చేప్పారు.ఈ కార్యక్రమం లో డాక్టర్. జి. గోవింద్, హెడ్ నర్స్. వినూతన కుమారి, ఆసుపత్రి అన్ని విభాగాల సిబ్బంది ల్యాబ్ టెక్నీషియన్స్ మాధవరావు, జయలక్ష్మి, మాధవి, నారాయణ, ప్రేమ కుమార్ పాల్గొన్నారు.

4

సాహసవంతుడి ఆయుధం **అస్త్రం**

T/AP/2024/0304/1072/41

ANDHRA PRADESH

prajalaastram999@gmail.com

విశాఖపట్నం | అనకాపల్లి

అల్లూరి సీతారామరాజు జిల్లా

శుక్రవారం 14-3-2025

# చోడవరంలో ఘనంగా ల్యాబ్ టెక్నీషియన్ డే





## రోగులకు పళ్ళు, రొట్టెలు పంపిణీ

చోడవరం అస్త్రం ప్రతినిధి : చోడవరంలో ల్యాబ్ టెక్నీషియన్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రోగులకు పళ్ళు రొట్టెలను పంచిపెట్టారు. అనంతరం యూనియన్ జిల్లా అధ్యక్షులు రాణి మాట్లాడుతూవైద్య రంగంలో కీలకం అని డయాగ్నోస్టిక్ సేవలసమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చొరవ చూపాలన్నారు.దశాబ్దాల తరబడి ల్యాబ్ టెక్నీషియన్స్ సమస్యలు పరిష్కారంకు నోచుకోలేదని,కాంట్రాక్ట్ ల్యాబ్ టెక్నీషియన్స్ సమస్యలు వర్ణనాతీతంగా ఉన్నాయన్నారు.అన్ని విభాగాల్లో కాంట్రాక్ట్ ల్యాబ్ టెక్నీషియన్స్ కు సమానపనికి సమాన వేతనం/100%గ్రాస్ వేతనం ఇవ్వాలని,కాంట్రాక్ట్ ఉద్యోగుల క్రమబద్ధీకరణ కొనసాగించాలని,ల్యాబ్ టెక్నీషియన్స్ కు ప్రమోషన్ చానల్ ఇవ్వాలని,జోనల్ క్యాడర్ గా మార్పు చేయాలని,క్యాడర్ పేరు మార్పుచేయాలని,అన్ని పి.హెచ్.సి లలో 2 వ లాబ్టెక్నీషియన్ పోస్ట్ మంజూరు చేయాలని.ఇరుకుగా ఉన్న ల్యాబ్ వైశాల్యం పెంచిఆధునీకరించా లన్నారు.ప్రజారోగ్యంలో ప్రధాన పాత్ర రోగనిర్ధారణ విభాగానికి సంబంచిన ల్యాబ్ టెక్నీషియన్ లదేనని,కేవలం పరీక్షా ఫలితాన్ని బట్టేవైద్యులు చికిత్స అందిస్తారని.ఇంతటి ప్రాధాన్యం ఉన్న ల్యాబ్ టెక్నీషియన్ క్యాడర్విషయంలో ప్రభుత్వాలు వారిసమస్యల పరిష్కార విషయంలో చొరవ చూపలేదని.ఈ ప్రభావం తప్పక ప్రజారోగ్యం మీద ఉంటుందన్నారు.వైద్య ఆరోగ్య శాఖలో ఉద్యోగంలోల్యాబ్ టెక్నీషియన్ గ్రేడ్ 2 గా చేరి ల్యాబ్ టెక్నీషియన్ గ్రేడ్ 2 గానే రిటైర్ అవుతున్నాడని.అంటే అది క్యాడర్ కే కాదని,వైద్య ఆరోగ్య శాఖ వ్యవస్థకు సిగ్గుచేటని,2015 లోనే హెచ్ ఓ డి అధికారులతో వైద్య శాఖ ప్రిన్సిపల్సెక్రటరీ ,మంత్రుల సమక్షంలో జరిగిన సమావేశంలో ల్యాబ్ టెక్నీషియన్ గ్రేడ్ 2 క్యాడర్సంఖ్యకు 25% పోస్ట్స్ ల్యాబ్ టెక్నీషియన్ గ్రేడ్ 1 గా,10% పోస్ట్స్ ల్యాబ్ సూపర్ వైజర్పోస్ట్స్(గజిటెడ్) క్రియేట్ చేయాలి అప్పుడేడయాగ్నోస్టిక్ సేవలు మోనటరింగ్జరుగుతూ పటిష్టం అవుతాయని నిర్ణయం చేశారు.10 సంవత్సరాలు ఐనా ఇప్పటికీఆదిశగా ప్రభుత్వాలు నిర్ణయాలుచేయలేకపోయినాయని,దీని వలన క్యాడర్ కు ,డయాగ్నోస్టిక్ సేవలకు ఎప్పటి కప్పుడు నూతన విధానాలు అందిపుచ్చుకోవటానికి,సలహాలు సంప్రదింపులు కోసం ఒక వ్యవస్థలేకుండా పోయిందని.ఆ ప్రభావంప్రజారోగ్యం మీదే పడుతుందన్నారు.ల్యాబ్ టెక్నీషియన్ క్యాడర్ ను జిల్లా క్యాడర్ నుంచి జోనల్ క్యాడర్ గా మార్చాలనే ప్రతిపాదన కూడా పరిస్కారానికి నోచుకోలేదని,అదే విధంగా క్యాడర్ పేరు మార్పు కోసం చేసిన ప్రతిపాదనలు ప్రభుత్వం దగ్గర పెండింగ్ లోనే ఉన్నాయనీ.2022నుంచి పీహెచ్సీ, యు పి హెచ్ సి లలో కొత్తపరికారాలు సమకూర్చారు. 63 రకాల పరీక్షలు చేసే వత్తిడి ఉంది.వీటితో కలిపి నేషనల్ ప్రోగ్రామ్స్ మలేరియా, టీబీ, హెచ్ఐవి పరీక్షలు నిర్వహణ ఒక ల్యాబ్ టెక్నీషియన్ చేయడం కష్ట సాధ్యంగా ఉందని.అందువలన రెండవ ల్యాబ్ టెక్నీషియన్ పోస్ట్ మంజూరు చేసి భర్తీ చేయాలని,కాంట్రాక్ట్ ఉద్యోగులకు వైద్య ఆరోగ్యశాఖలో 100% గ్రాస్ వేతనం అమలులో ఉండేదని,2018 లో దాన్ని రద్దుసేసి ఫిక్సిడ్వేతనంగా మార్చారన్నారు.తిరిగి 100% గ్రాస్ వేతనం వర్తింపచేయాలని కోరగా జి.ఓ.నెం.1672023 లో ఇచ్చినప్పటకీ నేటికీ అమలు జరుగలేదు.ఉత్తర్వులుఅమలు చేయాలని.వైద్య ఆరోగ్య శాఖలో వివిధ విభాఘాల్లో పనిచేసే కాంట్రాక్ట్ ల్యాబ్ టెక్నీషియన్స్ కు సమాన పనికిసమాన వేతనం వర్తింప చేయాలని.ఎన్నికల కోడ్ వలన కొంతమందికాంట్రాక్ట్ ఉద్యోగుల క్రమబద్ధీకరణఆర్డర్స్ ప్రభుత్వం దగ్గర పెండింగ్ఉన్నాయి. వాటికి వెంటనే ఆర్డర్స్ఇప్పించాలని, ఏపీ విపి డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్ లోనిలుపుదల చేసిన కాంట్రాక్ట్ ఉద్యోగుల క్రమబద్ధీకరణ ప్రక్రియపూర్తి చేయాలని.కాంట్రాక్ట్ ఉద్యోగుల క్రమబద్ధీకరణకొనసాగిస్తూ మిగిలి ఉన్న కాంట్రాక్ట్ఉద్యోగులను క్రమబద్ధీకరణ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీ మెడికల్ టెకీషియన్ అసోసియేషన్ జిల్లా జిల్లా అధ్యక్షులు గీతారాణి, జనరల్ సెక్రెటరీ మీసాల సూర్య శంకరరావు కోరారు.



## చోడవరంలో సీ.సీ రోడ్లు పేరుతో టి.డి.పి. నేతల దందా..???



చోడవరం అస్త్రం ప్రతినిధి : గుమ్మడికాయ దొరికినప్పుడే తద్దినం పెట్టాలన్న చందంగా మండలంలో టిడిపి నేతల వ్యవహార శైలి మారింది. దీపం ఉన్నప్పుడే ఇల్లు చక్కబెట్టుకో మన్నారు పెద్దలు అదేవిధంగా ప్రభుత్వం ఉన్నప్పుడే ఏదో విధంగా నాలుగు పైసలు వెనకేసుకోవాలని భావిస్తున్నారు మండలంలోని ప్రముఖ టిడిపి నాయకులనే విమర్శలు లేకపోలేదు. ప్రజలకు ఉపయోగమున్నచోట కాకుండా తమ స్వార్థంతో జనావాసాలు లేని చోట రహదారుల నిర్మాణానికి చేతులు చాపుతూ జేబులో నింపుకుంటున్నారనే ఆరోపణలు బహిరంగంగానే వినిపిస్తున్నాయి. అనకాపల్లి జిల్లా చోడవరంలోని ఖాళీ స్థలాల్లో సీ.సీ. రోడ్లు వేస్తామంటూ టి.డి.పి. నేతలు కొందరు పలు దందాలకు పాల్పడుతున్నారని స్థానికులు, ప్రజా సంఘాలు ఆరోపిస్తున్నారు. స్థలం యజమాని దగ్గర పదివేల నుండి 20 వేలు పైగా వసూళ్లకు పాల్పడుతున్నారని బహిరంగ విమర్శలు వినిపిస్తున్నాయి.వారి మాటలు వినని వారిని నానా చిత్ర హింస లకు గురి చేస్తూ పైశాచికంగా ప్రవర్తిస్తున్నారని బాధితులు, మహిళలు వ్యక్తపరుస్తున్నారు. డబ్బులు చేతులు మారిన తరువాత వారి ఇష్టాను సారం అక్రమ లే అవుట్లు లోదర్జా గా సీ.సీ. రోడ్లు వేసుకుంటూ పబ్బం గడుపుకుంటున్నారని బహిరంగ విమర్శలు అనేకం. కొంతమంది నేతలు ఒక ఇల్లు ఉన్నా సరే సిసి రోడ్డు వేస్తూ చుట్టుపక్కల ఉన్న ఖాళీ స్థలాలకు అధిక ధరలు వస్తాయని, వారి వద్ద కొంత నగదు తీసుకొని నిబంధనలకు విరుద్ధంగా భవిష్యత్తులో ఇల్లు నిర్మిస్తారో లేదో తెలియదు గాని సిసి రోడ్లు మాత్రం ముందుగానే వేస్తున్నారు. నివాస గృహాలు ఉండి రహదారులు వేయమని కాళ్లు అరిగేలా తిరుగుతున్న కనికరించని అధికారులు భవిష్యత్తు కోసం రహదారులు వేయడం చూస్తుంటే రేపటి తరానికి అధికారులు, నేతలు చేస్తున్న కృషి అభినందనీయం అనక తప్పదు. శిధిలమైన రహదారుల్లో ప్రయాణించలేక అనేక ఇబ్బందులు పడుతున్న పట్టించుకోకుండా ఒంటరిగా ఉన్న ఇళ్లకు తమకు చేతులు తడిపిన చోట రోడ్లు వేయించడం చూస్తుంటే మండలంలో టిడిపి నేతల కృషి ఎలా ఉందో ఇస్తే అర్థమవుతుంది. ఇప్పటికైనా అధికారులు , మంత్రులు స్పందిస్తారో లేదో వేచి చూడాల్సిందే.

## ఆటో ట్రాక్టర్ ఢీ ఆటో డ్రైవర్ మృతి

చోడవరం అస్త్రం ప్రతినిధి: ఆటో ట్రాక్టర్ ఢీకొన్న ఘటనలో ఆటో డ్రైవర్ మృతి చెందిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది.ఆటో డ్రైవర్ ఖాళీగా ఆరిపాక నుంచి వెంకన్నపాలెం వస్తున్నాడు, ప్రయాణికులు ఎక్కించుకోవడానికి ఎదురుగా వస్తున్న ట్రాక్టర్ అడ్డురు శివారులో ఆటోను బలంగా ఢీకొంది దీంతో ఆటో డ్రైవర్ నరసింహారావు అక్కడికక్కడే సంఘటన స్థలంలో మృతి చెందాడు. నీ సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



# గిరిజన గూడెల్లో దాహం కేకలు

### పట్టించుకోని అధికారులు
### చోద్యం చూస్తున్న ప్రజాప్రతిని దులు
### సి.పి.ఎం. మండల కమిటీ.



పాచిపెంట అస్త్రం ప్రతినిధి: త్రాగునీటి సమస్య పరిష్కారం చేసి కుమ్మరవలస గిరిజనులకు రక్షణ కల్పించాలని స్థానిక సిపిఎం శాఖ కార్యదర్శి దీసరి వసంతరావు డిమాండ్ చేశారు. వసంతరావు ఆధ్వర్యంలో కుమ్మరి వలస గెడ్డ చలమ వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఎ.న్వై.నాయుడు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గిరిజన శాఖ మంత్రివ సంధ్యారాణి త్రాగునీటి సమస్య పైన ప్రత్యేకమైన శ్రద్ధ పెట్టి గిరిజనులను ఆదుకోవాలని, స్వాతంత్ర్యం వచ్చి ఇన్నేళ్లయిన గిరిజన బతుకుల్లో మార్పు రాలేదని, ఇంకా మౌలిక సదుపాయాలు, రహదారులు, మంచినీటి కోసం కష్టాలు పడుతూనే ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సిపిఎం ప్రజా చైతన్య యాత్రలో భాగంగా ప్రజల సమస్యలు తెలుసుకుంటూ సిపిఎం పార్టీ చేపట్టిన యాత్రలో భాగంగా ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.ఇంకా అనేక సమస్యలతో గిరిజనులు బాధలు పడుతున్నారని కనీస మౌలిక సదుపాయాలు కూడా లేకుండా కష్టాలు పడుతున్నారని కలుషితమైన చలమ ఊట నీరు తాగి రోగాలు బారిన పడి గిరిజనులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పశువులకు గిరిజన ప్రాంతంలో మేకలకు కూడా నీరు లేకుండా ఉండడమే కాకుండా గిరిజనులకు కూడా త్రాగడానికి నీరు లేని పరిస్థితులు ఏర్పడిందని మరికొద్ది రోజుల్లో ఈ గడ్డ చలమనీయులు కూడా ఉండదని ఇటువంటి పరిస్థితుల్లో వెంటనే అధికారులు యుద్ధ ప్రాతిపదికన స్పందించి కుమ్మరవలస గ్రామంలో చేతిపంపు వెయ్యాలని, అత్యవసర పరిస్థితిలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా గిరిజనులకు ఉపయోగపడుతుందన్నారు. సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కోరాడ ఈశ్వరరావు మాట్లాడుతూ గత ఎనిమిది నెలల క్రితం త్రాగునీటి సమస్య పైఆందోళన చేపట్టిన అధికారులు స్పందించలేదని మన్యం జిల్లా కలెక్టర్ నీటి ఎద్దడి ఉన్నటువంటి ప్రాంతాలను గుర్తించి వెంటనే పరిష్కారం చేయడానికి ఆదేశాలు జారీ చేసిన సమస్యల పరిష్కారం చేయడంలో అధికారులు చొరవ చూపటం లేదన్నారు.పాడైపోయినటువంటి మోటార్ ను బాగు చేసి ట్యాంకు ద్వారా త్రాగునీరు అందించే విధంగా చర్యలు చేపట్టాలని లేదంటే దీనిపైన ఆందోళన కార్యక్రమాన్ని చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక మహిళలు కోడికాల లక్ష్మి, వరాలమ్మ,పార్వతి,సుశీల తోపాటు. స్థానికులు సూకురు లక్ష్మణరావు, జన్ని నాగరాజు, దిసర బుచ్చియ్య, కోడికాల త్రినాధ పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో 11 వేలు జరిమానా.
## ఎస్సై వెంకట సురేష్

పాచిపెంట అస్త్రం ప్రతినిధి: మద్యం సేవించి వాహనం నడిపి ప్రమాదం కారకుడైన డ్రైవర్ కు 11వెలు సరే మన విధించినట్లు పాచిపెంట ఎస్సై వెంకట సురేష్ తెలిపారు. సంఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి 12.3.20 25 న రాత్రి సుమారు ఒంటిగంట ప్రాంతంలో కొనవలస సుంకి ఘాట్రోడ్లో ఓ డి సి ఈ 7585. నెంబరు గల ఒడిస్సా ఆర్టీసీ బస్సును సుంకి వైపు నుండి వస్తున్న సిజి 10 ఏ యు 2008 వ్యాను గుద్దడంతో ఒడిస్సా ఆర్టిసి బస్సుకు అద్దాలు పగిలి నష్టం కలగడంతో బస్సు డ్రైవర్ ఫిర్యాదు పై వ్యాన్ డ్రైవర్ పై కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. సదరు వ్యాన్ డ్రైవర్ కు డ్రంకన్ డ్రైవ్ టెస్ట్ చేయడంతో పాజిటివ్ రావడంతో సదరు డ్రైవర్ ను గురువారం సాలూరు జె ఎఫ్ సీఎం కోర్టులో ప్రవేశపెట్టగా డ్రైవర్ కు డ్రంక్ అండ్ డ్రైవ్ గాను 10000 రూపాయలు. అజాగ్రత్తగా వాహనాన్ని నడిపినందుకు గను 1000 కలిపి 11వేలు జరిమానా విధించారన్నారు.కోర్టు సదరు డ్రైవర్ను మందలించి రెండవసారి ఇటువంటి తప్పు చేసిన జైలు శిక్షలు విధించబడుతుందని హెచ్చరించారని ఎస్సై తెలిపారు.

## సోంపురం బంధలుకు మంచినీటి కుళాయిలు ఇవ్వండి




రావికమతం అస్త్రం ప్రతినిధి: రావికమతం మండలం చీమలపాడు పంచాయతీ కొండ శిఖర గ్రామం 3 కుటుంబాలు పి వి టి జి కొందు తెగ గిరిజనులు జీవనం సాగిస్తూ ఉన్నారు. మంచినీళ్ల కోసం గడ్డినీరును ఆశ్రయిస్తూ. నీళ్లు తాగడంతో తరుచు పిల్లలకి అనారోగ్యం గురవుతున్నారు. మంచినీరు సౌకర్యం కల్పించాలని అనేకసార్లు అధికారులు ఫిర్యాదు చేసిన. పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రధానమంత్రి జల్ జీవన్ మిషన్ పి.వి. టీ.జీ.కి ప్రత్యేక పథకం ఏర్పాటు చేసిన మాకు ఆ పథకాన్ని వర్తింప చేయలేదని, ఈ మధ్యకాలంలో మా గ్రామానికి కరెంటు సౌకర్యం కల్పించారు. మంచినీటి సౌకర్యం కల్పించాలని కోరుతున్నామని, తరచూ అనారోగ్యం గురయితే డోలీలు కట్టుకొని చీమలపాడు పంచాయతీ కేంద్రానికి రావాల్సి వస్తుందని, రాష్ట్ర ప్రభుత్వం డోలీలను అరికడతామని ఓ పక్క ప్రచారం చేస్తూన్నారని, మా గ్రామాలకు రోడ్ సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామని గేమిలి శ్రీను మర్రి చిలుకమ్మ, మర్రి గౌరి కోరుతున్నారు.

5
సామాన్యుడి ఆయుధం
T/AP/2024/0304/1072/41
అస్త్రం
ANDHRA PRADESH
prajalaastram999@gmail.com
విశాఖపట్నం | అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు జిల్లా
శుక్రవారం 14-3-2025

# ఆ కాలనీలో తాగునీటి కష్టాలు!

**కనిపించని ఇంటింటి కుళాయిలు!**
**స్పందించని అధికారులు!**
**ఇబ్బందులు పడుతున్న కాలనీవాసులు!**



చీడికాడ అస్త్రం ప్రతినిధి :కేంద్ర ప్రభుత్వం ప్రతి ఒక్కరికి తాగునీరు అందించాలని ద్వారా కోట్లాది రూపాయలు వెచ్చించి ప్రజలకు తలనీటి సమస్య పరిష్కరించాలని చర్యలు చేపట్టింది. కానీ అధికారుల నిర్లక్ష్యమో లేక ప్రజలు చేసుకున్న శాపమో కానీ కొన్ని గ్రామాలకు నేటికీ తాగునీరు అందని దుస్థితి కనిపిస్తుంది. ఎక్కడో మారుమూల ఏజెన్సీ ప్రాంతం, కొండకోనల్లో గ్రామాలు అనుకుంటే పొరపాటే. అనకాపల్లి జిల్లా పరిధిలో గల చీడికాడ మండల కేంద్రానికి సుమారు రెండు కిలోమీటర్ల దూరంలో ఆదర్శ పాఠశాల సమీపాన గత టిడిపి ప్రభుత్వంలో ఎరుకుల కులస్తులకు కాలనీ ఇల్లు ఇవ్వడంతో ఎరుకలు ఇల్లు నిర్మించుకుని అప్పట్లో గొట్టపు బౌలను ఏర్పాటు వాటి ద్వారా నీరు అందేది.అనంతరం ప్రభుత్వం మారిన తర్వాత వైసీపీ ప్రభుత్వం ఆ పక్కన ఖాళీగా ఉన్న ప్రభుత్వ స్థలంలో జగనన్న కాలనీ మంజూరు చేశారు. కాలనీ మంజూరైన వెంటనే యుద్ధ ప్రాతిపదికన బోరు ఏర్పాటు చేసి మోటార్ను సైతం బిగించారు. కానీ పైప్ లైన్ లు వేయడం మరిచారు. కాలనీలో సుమారు 30కి పైగా కుటుంబాలు ఇల్లు నిర్మించుకొని నివసిస్తున్నారు. గత టిడిపి ప్రభుత్వ హయాంలో నిర్మించిన రెండు గుట్టకు బావులు మరమ్మతులకు గురికాగా, వైసీపీ ప్రభుత్వంలో ఏర్పాటు చేసిన మోటార్ ద్వారా నీరును ఉపయోగించుకుంటున్నారు. జల్జీవన్ మిషన్ ద్వారా ఇంటింటికీ కొళాయిలు ఏర్పాటు చేసే సమయంలో తమకు ఇంటింటికి నీరు అందుతుందని భావించారు. కానీ జగనన్న కాలనీ అనే నిర్లక్ష్యమో లేక అమాయకులు ఉంటున్నారని భావించారో ఏమో కానీ అక్కడ జల్జీవన్ మిషన్ ద్వారా ఇంటింటి కుళాయిలు వేయడం మానేశారు. దీంతో ఆ కాలనీవాసులకు నీటి కష్టాలు ప్రారంభమయ్యాయి. ఆ పక్కనే ఉన్న మంచాల గ్రామానికి వెళితే వారు నీరు ఇవ్వడంలేదని, ఎవరికి నీరు అవసరం వచ్చిన మోటార్ ఆన్ చేసి పట్టుకోవలసి వస్తుందని, కుళాయిలు లేకపోవడం ట్యాంక్ ఏర్పాటు చేయకపోవడంతో మోటార్ తరచూ ఆన్ ఆఫ్ చేయడం వల్ల కాలిపోతుందని కాలనీవాసులు తెలిపారు. ఈ సమస్యపై పలుమార్లు చీడికాడ పంచాయతీ అధికారులకు సంబంధించిన నీటిపారుదల శాఖ అధికారులకు తెలిపిన స్పందించడం లేదని, గతంలో పాత్రికేయులను ఆశ్రయించడంతో కథనాలు ప్రచురితం కాగా నీ తాగునీటిపారుదల శాఖ సిబ్బంది వచ్చి బోరు మరమ్మతు చేశారు కానీ వాడుకునేందుకు వీలులేదని బురద నీరు వస్తుందని మోటారు ద్వారా పైపులైను ఏర్పాటు చేసి నీరు అందించాలని కోరిన స్పందించడం లేదని కాలనీవాసులు ఆవేదన వ్యక్తపరిచారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తమకు తాగునీటి సమస్య పరిష్కరించాలని కాలనీవాసులు కోరుతున్నారు.

## చీడికాడ ఉపతాహసిల్దార్ రాజా



చీడి కాడ అస్త్రం ప్రతినిధి: చీడికడ మండల ఉపతహసిల్దార్ గా ఎం రాజా గురువారం బాధ్యతలు చేపట్టారు. ఇప్పటివరకు ఇక్కడ విధులు నిర్వహించిన సత్యనారాయణ ను విమాడుగుల బదిలీ చేస్తూ, విమాడుగులలో విధులు నిర్వహిస్తున్న రాజా ను చీడికాడ మండలానికి బదిలీ చేస్తూ ఉన్నతాధికారుల ఆదేశాలు జారీ చేయడంతో ఆయన బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా వీఆర్వోలతో సమావేశాన్ని నిర్వహించారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలు, గ్రామసభల్లో వచ్చిన సమస్యల వినతులు రెండు రోజుల్లో పరిశీలించి పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు స్పెషల్ డ్రైవ్ నిర్వహించి సెలవులు అంటూ తప్పించుకోకుండా బాధ్యతగా సమస్యల పరిష్కార ధ్యేయంగా పనిచేయాలని సూచించారు. నిబంధన ప్రకారం ప్రజలకు రెవెన్యూ సహాయ సహకారాలు అందజేయడం జరుగుతుందని, రైతుల సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

## ప్రశాంతతే విజయానికి పునాది

### ఎమ్మెల్యే బండారు



చీడికాడ అస్త్రం ప్రతినిధి :ప్రతి ఒక్కరికి ప్రశాంతతే విజయానికి పునాది కలుగుతుందని మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి అన్నారు. అనకాపల్లి జిల్లా చీడికాడ మండలం లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు సర్టిఫికెట్స్ ఫోల్డర్స్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న బండారు సత్యనారాయణ మూర్తి మాట్లాడుతూ శ్రద్ధగా చదివి ప్రశాంతంగా వెళ్లి పరీక్షలు రాస్తే విజయం ఏదో చదువుతున్నాము ఏదో రాస్తున్నాము అనే భావనతో విద్యార్థులు పరీక్షలు రాస్తే విజయం వరించదని కృషి పట్టుదల ఉంటే సాధించలేనిది ఏమీ లేదని ఆయన అన్నారు. వైస్ ఛాన్సలర్ ముర్రు ముత్యాలనాయుడు నేడు ఉన్నత స్థాయిలో ఉన్న ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పాఠశాలలో విద్య అభ్యసించిన వారేనని ప్రతి ఒక్కరూ బాధ్యతగా చదువుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించి బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని సూచించారు, తిరువూరు గ్రామానికి చెందిన పాత్రిన సురేష్ సొంత నిధులతో ఏర్పాటు చేసిన సర్టిఫికెట్లు ఫోల్డర్స్ ను మీ సందర్భంగా పదో తరగతి విద్యార్థులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కొప్పుల వెలమ సంక్షేమ, అభివృద్ధి చైర్మన్ పి వి జి కుమార్, మాజీ శాసన సభ్యులు గవిరెడ్డి రామానాయుడు, మండలం విద్య శాఖ అధికారులు బొంజు బాబు,బి వి రమణ, ఎంపీడీవో హేమ సుందర్ రావు, మండల స్థాయి అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## వాలాబులో రెండు ద్విచక్ర వాహనాలు దగ్ధం

దేవరాపల్లి అస్త్రం ప్రతినిధి : మండలంలోని వాలాబు ప్రాంతంలో రెండు ద్విచక్ర వాహనాలు దగ్ధమయ్యాయి. సంఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. చీడికాడ మండలంలోని కోనాం పంచాయతీ శివారు రేల్లల పాలెం గ్రామస్తులు తమ గ్రామానికి వాహనాలు వెళ్లే రహదారి లేకపోవడంతో బాలాపూర్ రెవెన్యూ పరిధిలో ని రోడ్డు పక్కన గల టేకు తోటలో వాహనాలను నిలిపి ఉంచి అక్కడనుండి నాలుగు కిలోమీటర్ల దూరం కొండపై నుండి కాలినడకన గ్రామానికి చేరుకుంటారు. అదేవిధంగా గ్రామానికి చెందిన కోమటి గంగరాజు తన ద్విచక్ర వాహనాన్ని టేకు తోటలో నిలిపి ఉంచారు. విజయనగరం జిల్లాకు చెందిన వినపర్తి కళ్యాణం తన సోదరిని రెల్లల పాలెం కు చెందిన వ్యక్తికి హెచ్ వివాహం చేయడంతో సోదరి ఇంటికి చూసేందుకు వచ్చి తన వాహనాన్ని కూడా టేకు తోటలో ఉంచి గ్రామానికి చేరుకున్నారు. గురువారం మధ్యాహ్నం 11 గంటల సమయంలో గుర్తుతెలియని వ్యక్తులు పొగ తాగి పడేయడం వలన మంటలు చెలరేగి చెట్లుతో పాటు రెండు బైకులు దగ్ధం అయ్యా యని స్థానికులు తెలిపారు. వాహన యజమానులు బోరున విలపిస్తున్నారు.





## ‘గావు’ మన్నది!... గంగమ్మ సన్నిధి.!!

### వైభవంగా గంగమ్మ’ జాతర ‘!!

చీడికాడ అస్త్రం ప్రతినిధి: అనకాపల్లి జిల్లా చీడికాడ మండలంలోని బి సింగవరం గ్రామం లో కొలువు దీరిన శ్రీ శ్రీ శ్రీ గంగమ్మ తల్లి గావు జాతర వైభవోపేతంగా గ్రామానికి చెందిన యాదవులు నిర్వహించారు.సోమవారం ప్రారంభమైన ఈ ఉత్సవం మూడోరోజు బుదవారం రాత్రి తో ముగుసింది.తొలిరోజు సోమవారం రాత్రి పది గంటలకు అమ్మవారి( పెట్టె దింపుడు) కార్యక్రమం విజయవంతం గా పూర్తైంది. తప్పెడగుళ్ళచప్పుళ్ల తో ఈ మహత్తర ఘట్టాన్ని సాంప్రదాయబద్దంగా నిర్వహించారు . మంగళవారం తెల్లవారుజామునుంచే ఇక్కడ సంబరం అంగరంగ వైభవంగా ప్రారంభమైంది.మూడు భారీ తప్పెడగుళ్ళ గరిడీలు తరలి వచ్చాయి.మొల,కాళ్ల గజ్జెలు, తప్పెడ గుళ్ళ తో నేల దద్దరిల్లింది. తప్పెట గుడి సేవా విన్యాస సన్నివేశాలుతో అమ్మ ప్రాంగణం హోరెత్తింది.గంగమ్మ వారి పుట్టుక ,తదితర కథాంశాలతో ఆలపించిన గీతాలు అలరించాయి.తాటాకు పందిరిలో కథళీఫలాలు,నారికేళాలు వంటి గెలలనువ్రేలాడదీసారు.కీ.శే.ఉరికూటి గంగయ్య,ఉరికూటి గంగు నాయుడు కుటుంబీకుల ఆధ్వర్యంలో ఈ జాతర నిర్వహించారు.ఈ సందర్భంగా మధ్యాహ్నం భారీ అన్నసమారాధన ఏర్పాటు చేశారు.పెద్ద ఎత్తున భక్తులు హాజరై అమ్మ వారి ప్రసాదాన్ని స్వీకరించారు.పరిసర గ్రామాలకు చెందిన నివాసితులు భారీగా హాజరై ఉత్సవాన్ని తిలకించారు.

## గ్లూకోమా వ్యాధితో కంటి చూపుకు ప్రమాదం




కే కోటపాడు అస్త్రం ప్రతినిధి: ప్రతి ఆరు నెలలకు ప్రతి ఒక్కరూ కంటి పరీక్షలు నిర్వహించుకోవాలని విజన్ టెక్నీషియన్ సాయికుమార్ అన్నారు. గ్లూకోమా వ్యాధి నివారణ దినోత్సవం సందర్భంగా స్థానిక ఎల్వి ప్రసాద్ కంటి ఆసుపత్రి తనిఖీ కేంద్రం ఆధ్వర్యంలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో కంటి చూపుపై గురువారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ షుగర్ వ్యాధి ఉన్నవారు కంటిచూపు పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని గ్లూకోమా వ్యాధి తీవ్రతతో కంటిచూపు పోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఈ సందర్భంగా హై స్కూల్ విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎస్వీ పద్మావతి, ఉపాధ్యాయులు కొరతం ఈశ్వరరావు, మండల మురళీకృష్ణ, సంఘమిత్ర రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ప్రధాన కార్యదర్శి బొంతు మంగపతిరావు, ఫీల్డ్ వర్కర్ సంతోషి పాల్గొన్నారు.



## కల్యాణ మండపం నిర్మాణానికి స్థల పరిశీలించినఎమ్మెల్యే బండారు

కే కోటపాడు అస్త్రం ప్రతినిధి: కే కోటపాడు మండలంలో కళ్యాణ మండపం నిర్మాణానికి మాడుగుల ఎమ్మెల్యే స్థలాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మాడుగుల నియోజకవర్గ శాసన సభ్యులు బండారు సత్యనారాయణ మూర్తి, అడిషనల్ కమిషనర్ రమేష్ , వి ఎం ఆర్ డి ఏ చైర్మన్ ప్రణయ్ గోపాల్ రాష్ట్ర కొప్పులవెలమ అభివృద్ధి, సంక్షేమ చైర్మన్ పి వి జి కుమార్ ,మాజీ శాసన సభ్యులు గవిరెడ్డి రామానాయుడు, జిల్లా అధికారులు, మండల అధికారులు,మండల కూటమి నాయుకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైవాడ సాయి బాబా గుడి వద్ద అన్న సమారాధన



దేవరాపల్లి, (అస్త్రం ప్రతినిధి) : రైవాడలోని షిర్డీ సాయిబాబా గుడి వద్ద గురువారం అన్నసమారాధన కార్యక్రమానికి మహిళా భక్తులు శ్రీకారం చుట్టారు. సుమారు పదిహేన్నళ్ల కిందట రైవాడ జలాశయానికి ఆనుకుని ఉన్న గ్రామదేవత ఎరకాలమ్మ గుడికి అతి సమీపంలో బాబా గుడిని నిర్మించారు. ఈ ఆలయంలో ప్రతీ గురువార ప్రత్యేక పూజలు జరుగుతూ ఉంటాయి. ఇందులో భాగంగా రైవాడ గ్రామానికి చెందిన కొంత మహిళా భక్తులు ఆర్థిక సహకారంతో ఈ బృహత్తర అన్నదాన కార్యక్రమానికి రూపకల్పన చేశారు. స్వామి వారికి మధ్యాహ్నం హారతి ఇచ్చిన అనంతరం ఈ కార్యక్రమాన్ని మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కరావు గురువారం లాంఛనంగా ప్రారంభించారు. భోజనానికి వచ్చిన భక్తులకు భోజనాలు వడ్డించారు. ఈ సందర్భంగా మహిళా భక్తులు మాట్లాడుతూ ప్రతీ గురువారం బాబా గుడి దగ్గర మధ్యాహ్నం భోజనాలు పెట్టే కార్యక్రమాన్ని నిర్వహించదలచామన్నారు. దాతల సహకారాన్ని తీసుకుంటూ అన్నదాన కార్యక్రమాన్ని కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

సామాన్యుడి ఆయుధం
అస్త్రం
T/AP/2024/0304/1072/41
ANDHRA PRADESH
prajalaastram999@gmail.com
విశాఖపట్నం | అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు జిల్లా
శుక్రవారం 14-3-2025





# గిరిజన గ్రామాల్లో ఉప ముఖ్యమంత్రి మార్క్

జనసేన పార్టీ మండల కార్యదర్శి బుజ్జిబాబు.

అనంతగిరి, అస్త్రం ప్రతినిధి : అల్లూరి సీతారామరాజు జిల్లా, అనంతగిరి మండలం, పినకోట పంచాయతీ, ఎలాగలపాడు గ్రామంలో జనసేన పార్టీ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి వర్యులు కొణిదల పవన్ కళ్యాణ్ తన సొంత నిధులతో గ్రామానికి బోర్ వెల్ తీయించి, వాటర్ ట్యాంక్ నిర్మాణ పనులు, అంగన్వాడీ భవన నిర్మాణ పనులువేగవంతంగా జరుగుతున్నాయి. ఆ గ్రామానికి హుకుంపేట జనసేన పార్టీ మండల అధ్యక్షులు బలిజ కోటేశ్వరరావు పడాల్, అనంతగిరి జనసేన పార్టీ మండల కార్యదర్శి పోడెల బుజ్జిబాబు సందర్శించి గ్రామంలోని మహిళలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ మేమెంతోమంది అధికారులకు, రాజకీయ నాయకులకు గతంలో అనేకసార్లు మా సమస్యలను తెలియపరిచిన మా సమస్య తీర్చలేదు. కానీ పవన్ కళ్యాణ్ కు మా సమస్య చెప్పిన వెంటనే మూడురోజుకే తన సొంతనిధులతో మంచినీరు సమస్యలు, అంగన్వాడీ భవనం నిర్మించడం మా అదృష్టం అని కొనియాడారు. పవన్ కళ్యాణ్ కి రుణపడి ఉంటామని ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.అలాగే జనసేన పార్టీ నాయకులు మా గ్రామానికి ఎవరు వచ్చినా మాకు పవన్ కళ్యాణ్ నే గుర్తుకు వస్తారని ఆనందం వ్యక్తం చేశారు.

# హైడ్రో పవర్ ప్రాజెక్టు నిర్ణయం వెన్నక్కితీసుకోవాలి: జెడ్పీటీసి గంగరాజు




అనంతగిరి అస్త్రం ప్రతినిధి: హైడ్రో పవర్ ప్రాజెక్టు నిర్ణయం వెనక్కి తీసుకోవాలని అనంతగిరి జెడ్పిటిసి దిసారీ గంగరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలో సిపిఎం పార్టీ జన చైతన్య యాత్రలో భాగంగా అనంతగిరి జెడ్పిటిసి గంగరాజు కొండ శిఖర గ్రామాలైన రేగులపాలెం, కొండిబకోట, తమటు, చింతలపాలెం గ్రామాలలో గురువారం పర్యటించి సమస్యలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైడ్రో పవర్ ప్రాజెక్ట్ నిర్ణయాలు వెనక్కి తీసుకోవాలని లేనిపక్షంలో తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. హైడ్రో పవర్ ప్రాజెక్ట్ వ్యతిరేక తీర్మానం చేసి ఈనెల 17న అనంతగిరిలో జరిగే ధర్నాను జయప్రదం చేయాలని అలాగే ప్రజలందరూ పోరాటాల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విశాఖ మట్టి ఉపాధ్యక్షుడు నారంగి సింహాచలం, కార్యదర్శి గొల్లూరి ఆనంద్ వార్డ్ మెంబర్ గొల్లూర్ గోవింద్, సత్తి దేముడు, ఈశ్వరరావు సోమల దేముడు కురిసెల ఈశ్వరరావు, గుంట గోవింద్, పాతని సన్యాసమ్మ గొల్లూరి ఆదమ్మ, గంగమ్మ సిపిఎం పార్టీ నాయకులు పాంగిమోహన్ జన్ని సింహాద్రి నారాజి సురేష్ బాబు పాల్గొన్నారు.




## ఎం.డి.ఎం. మహిళ కార్మికుల సమస్యలు సాధనకై చలో విజయవాడ

చోడవరం అస్త్రం ప్రతినిధి : ప్రభుత్వ పాఠశాలల్లో అమలవుతున్న మధ్యాహ్న భోజన పథకం ఎండి ఎం మహిళా కార్మికుల సమస్యల సాధనకై ఈనెల 18న విజయవాడలో జరుగు ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని రాష్ట్ర కమిటీ అధ్యక్షురాలు గూనూరు వరలక్ష్మి గురువారం ఓ ప్రకటనలో కోరారు. మధ్యాహ్న భోజన కార్మికులకు వేతనాలు పెంచాలని, పెరుగుతున్న నిత్యవసర వస్తువుల ధరలకు అనుగుణంగా కుకింగ్ కాస్ట్ పెంచాలని, ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని, రాజకీయ వేధింపులు అక్రమ తొలగింపులు ఆపాలని, స్కూల్ విలీనం పేరుతో తొలగించిన కార్మికులను మళ్లీ విధుల్లోకి తీసుకోవాలని కోరుతూ జరుగుతున్న ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని రాష్ట్ర కమిటీ మహిళ కార్మికులను, అనుబంధ ప్రజా, మహిళ సంఘాలను వారు కోరారు.

## టూరిజం డైరెక్టర్ దృష్టికి మండల సమస్యలు

ముంచింగి పుట్టు అస్త్రం ప్రతినిధి : టూరిజం డైరెక్టర్ కిల్లు రమేష్ నాయుడు దృష్టికి అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచినపుట్టు మండల సమస్యలను మండల నేతలు వివరించారు.ముంచంగిపుట్టు మండలం సుజనకోట, జోలాపుట్, వనుగుమ్మా,వనభసింగి, జర్జుల పంచాయతీ పరిధి లో గల సుజనకోట గ్రామం మత్యగడ దగ్గర టూరిజం ప్రాంతం,లుంగపుట్ కొండ పైన కేవ్, జోలాపుట్ గ్రామ పైన టూరిజం ప్రాంతం, సంగడ దగ్గర దుడుమ డ్యామ్ ప్రాంతం,బురదగుంట లో వాటర్ పాల్స్ ప్రాంతంలో టూరిజం ప్రాంతంగా ఏర్పాటు చేసి అ ప్రాంత గిరిజన నిరుద్యోగ లకు ఉపాధి కలిపించాలని టూరిజం డైరెక్టర్ గారికి వినతి పత్రం ఇవ్వటం జరిగింది. అయిన కూటమి ప్రభుత్వం దృష్టికి తీసుకోని వెళ్లి పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా టీడీపీ మండల అధ్యక్షులు కె బలరాం, ప్రధాన కార్యదర్శి కొంతేరి జాగత్రాయ్, ఉపాధ్యాసులు ఎస్ బాబూజీ, రాష్ట్ర ఎస్ టి సెల్ ఆర్గనైజేషన్ సెక్రటరీ జి రామమూర్తి, సర్పంచ్ వి లక్ష్మణ్, క్లస్టర్ ఇంచార్జ్ ఎం చిన్ని బాబు, అసెంబ్లీ మహిళా అధ్యక్షులు కె సన్యాసమ్మ, నాయకులు బి రామారావు, కె పద్మనాభం వి జగదీష్ లు కార్యక్రమం లో పాల్గొన్నారు.



# సమ్మర్ క్రష్ లో బోరు మరమ్మత్తులు

ముంచింగి పుట్టు అస్త్రం ప్రతినిధి : మండల పరిధిలోగల జోలాపుట్ పంచాయతీమొంజా పుట్ గ్రామంలో మరమ్మత్తులకు గురైన బోరుబావినిసమ్మర్ క్రస్ లో భాగంగా గురువారం వరమ్మత్తులు చేపట్టారు. ఇన్చార్జి ఎంపీడీవోసూర్యనారాయణమూర్తి ఆదేశాల మేరకు బోరు మెకానిక్ వెంకట రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో సిబ్బందితో గత కొద్ది రోజులుగా మరమ్మత్తులు గురై బోరు మూలకు చేరడంతో గ్రామ మహిళలు నీరు సేకరించడంతో తీవ్ర ఇబ్బందులు గురవుతున్న నేపథ్యంలో బోరు మరమ్మత్తులు చేపట్టి వినియోగంలోకి తీసుకురావడంతో మహిళలు హ ర్షం వ్యక్తం చేశారు. వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకుని ఇన్చార్జి ఎంపిడి ఓ నీటి ఎద్దడి లేకుండా ముందస్తు చరలు చేపట్టారు. దీంట్లో భాగంగానే సమ్మర్ క్రాస్ తో మరమ్మత్తులు గురైన బోరులను మరమ్మతులు చేపట్టి వినియోగంలోనికి తీసుకుని వచ్చి ఆయా గ్రామాల్లో త్రాగునీటి ఇత్తడి లేకుండా చూస్తున్నమని ఆయన అన్నారు. మండల పరిధిలో ఎక్కడ బోరులు మరమ్మతులే గురై మూలకు చేరుకున్న ఎంపీడీవో కార్యానికి సంప్రదిస్తే మెకానిక్ వచ్చి మరమ్మత్తులు చేపట్టి త్రాగునీటి సౌకర్యం కల్పించే అవకాశం ఉందని ప్రజలందరూతెలుసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బోరు మెకానిక్ సిబ్బంది గ్రామ యువత పాల్గొన్నారు.







## చట్టాలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలి

దేవరాపల్లి, అస్త్రం ప్రతినిధి : విద్యార్థి దశ నుంచి చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని చోడవరం మండల న్యాయ సేవా సంఘం అధ్యక్షులు, సీనియర్ డివిజన్ సివిల్ జడ్జి వి.గౌరీశంకర్రావు అన్నారు.ఈ మేరకు గురువారం దేవరాపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఫోక్సో చట్టంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ-1 బి.పడాల్ దాసు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## లంకవానిపాలెం వివాద స్థలాన్ని సామాజిక కార్యక్రమాలకు వినియోగించుకోవాలి



కే కోటపాడు అస్త్రం ప్రతినిది: లంకవానిపాలెం గ్రామంలో 98 సెంట్లు విస్తీర్ణం గల భూమిపై ఆ గ్రామానికి చెందిన మహిళలు మాడుగుల నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తిని గురువారం కలసి ఆ స్థలం దురాక్రమణకు గురికాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. సదరు స్థలాన్ని గ్రామస్తులంతా సామాజిక కార్యక్రమాలకు వినియోగించుకోవాలని ఎమ్మెల్యే బండారు సూచించారు. గ్రామానికి చెందిన ఒక ఉపాధ్యాయుడు ఆ స్థలాన్ని దురాక్రమించాలని చూస్తున్నారని ఎమ్మెల్యే కు ఫిర్యాదు చేశారు. అందులో భాగంగానే అక్కడ రెండు బడ్డీలను ధ్వంసం చేశారని గుర్తు చేశారు. ఎప్పటి లాగానే ఆ స్థలాన్ని సామూహిక కార్యక్రమాలునిర్వహించుకునేందుకు ఉపయోగించుకోవాలని సూచించారు. ఇందుకు సంబంధించి పోలీసులు దేవాదాయ శాఖ అధికారులతో తాను మాట్లాడతానని గ్రామస్తులకు ఎమ్మెల్యే బండారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన మహిళలు కొరుపోలు చిన్నమ్మలు, దేవుడమ్మ, రామకృష్ణ, వరలక్ష్మి, నాగమణి, డెక్క పైడితల్లమ్మ, పాల్గొన్నారు.

## వైసిపికార్యకర్త కుటుంబానికి జెడ్పీ చైర్ పర్సన్ సుభద్ర పరామర్శ



ముంచంగి పుట్టు, అస్త్రం ప్రతినిధి : ముంచంగిపుట్టు మండలం కుముడా పంచాయతీ బూరుగుమెట్ట గ్రామానికి చెందిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొరగం సోమన్న ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఈ కుటుంబాన్ని ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్తు చైర్ పర్సన్ జల్లిపల్లి సుభద్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల టీంతో కలిసి గురువారం పరామర్శించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను ఓదారుస్తూ తామంతా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఏ కష్టం వచ్చినా తనను సంప్రదించాలని ఈ సందర్భంగా సుభద్ర సోమన్న కుటుంబ సభ్యులకు తెలిపారు. సోమన్న కుటుంబ సభ్యులను పరామర్శించిన వారిలో ఎంపీపీ అరిసెల సీతమ్మ, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పద్మారావు, ఎంపిటిసి సుబ్బలక్ష్మి, ఎంపీటీసీ కమల, సర్పంచుల ఫోరం అధ్యక్షులు రమేష్, జోలాపుట్ సర్పంచ్ నీలకంఠం మాకవరం సర్పంచ్ గంగాధర్ , మాజీ సర్పంచ్ జయదేవ్ వైఎస్ఆర్సిపి మండల కార్యదర్శి రాంప్రసాద్, వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు గొల్లోరి సన్యాసిరావు, కుముడా పంచాయతీ సర్పంచ్, ఎంపీటీసీ, బూసిపుట్టు మాజీ సర్పంచ్ మంగళన్న, భాస్కర్,వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు కన్వీనర్లు పాల్గొన్నారు.